teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 338 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 29 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ₹5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఆపరేషన్ కగార్

నార్త్ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం... మావోయిస్టుల ఉనికి పెద్దగా లేదని వాఖ్యలు



02

## ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేయాలి

**శాంతిచర్చలు జరపాలని మావోయిస్టులు ప్రకటన**

**మావోయిస్టు అగ్రనేత అభయ్ పేరుతో లేఖ విడుదల**



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపేయాలని.. తమతో శాంతిచర్చలు జరపాలని మావోయిస్టులు ప్రకటించారు. సోమవారం సాయంత్రం మావోయిస్టు అగ్రనేతఅభయ్ పేరుతో లేఖ విడుదల

మిగతా 2 లో



## టెన్త్ మెమోల విధానంలో మార్పులు

**విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఆదేశాలు జారీ**

**ఈనెల 30న పది పరీక్షా ఫలితాల విడుదలకు అవకాశం**

**ఇందుకు సంబంధించి ఏర్పాట్లలో అధికారులు**




02

ఈనెల 30వ తేదీన పదవ తరగతి పరీక్షా ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఫలితాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క విడుదల చేసే అవకాశం ఉందని టెన్త్ పరీక్షల విభాగం అధికారులు తెలిపారు. వాస్తవానికి టెన్త్ మూల్యాంకన ప్రక్రియ, మార్కుల కంప్యూటరీకరణ, పలు దఫాల పరిశీలన ప్రక్రియ వారం రోజుల క్రితమే పూర్తయింది.



## పార్టీ లైన్ దాటి ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

**ఉగ్రదాడి నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం కీలక ఆదేశాలు**

**కాంగ్రెస్ నేతలకు అధిష్ఠానం ఆదేశాలు**

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో తాజాగా కాంగ్రెస్ అధిష్టానం కీలక ఆదేశాలు జారీ చేసింది. పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా పార్టీ లైన్ దాటి ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దని సోమవారం కాంగ్రెస్ నేతలకు

మిగతా 2 లో

రాష్ట్రంలో జరుగుతున్న అనర్థాలకు

## కేసీఆరే కారణం


**బీఆర్ఎస్ ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు**

**సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు**



హైదరాబాద్, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అనర్థాలకు కేసీఆరే కారణం అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ రాష్ట్ర ఖజానా అంతా ఖాళీ చేసి ఇప్పుడు మాపై

మిగతా 2 లో



## కేటీఆర్ కు హైకోర్టులో భారీ ఊరట

**పరువు నష్టం కేసును కొట్టివేసిన న్యాయస్థానం**

హైదరాబాద్, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన పరువు నష్టం కేసును న్యాయస్థానం కొట్టివేసింది. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయన పరువుకు నష్టం కలిగించారని కేటీఆర్ పై నమోదైన కేసు తుది విచారణ సోమవారం

మిగతా 2 లో

### గాయపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కొద్ది రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సలహా ట్విట్టర్ వేదికగా తెలిపిన కేటీఆర్**

## అనుభవం దృష్ట్యా నూతన సీఎస్‌గా రామకృష్ణా రావు

**వచ్చే ఆగస్టులో పదవీ విరమణ**


**సుదీర్ఘ కాలం ఆర్థిక శాఖలో సేవలు**

**ఈ నెల 30న పదవీ విరమణ కానున్న ప్రస్తుత సీఎస్**

హైదరాబాద్, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ రామకృష్ణారావు

మిగతా 2 లో





## సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన సీఎం

**చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ ప్రారంభం**

హైదరాబాద్, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): ఎప్పుడూ అధికారులతో మీటింగులు మంత్రులు, ఎమ్మెల్యేలతో చర్చలతో బిజీ బిజీగా ఉండే సీఎం రేవంత్ రెడ్డి సోమవారం

మిగతా 2 లో



02

## నటుడు బాలకృష్ణతో పాటు 71 మందికి పద్మ అవార్డులు

**4 పద్మ విభూషణ్, 10 పద్మ భూషణ్, 57 మందికి పద్మశ్రీ**

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రధానం**

## ఓల్డ్ సిటీలో ఈడీ అధికారులు సోదాలు

**మహేశ్వరం భూముల విషయంలో తనిఖీలు**

హైదరాబాద్, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ఓల్డ్ సిటీలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. సోమవారం తెల్లవారు జామున పలు బృందాలుగు విడిపోయిన ఈడీ అధికారులు ఈ సోదాలు నిర్వహిస్తున్నారు. భూదాన్ భూముల వ్యవహారంలో ఈ సోదాలు జరుగుతున్నాయి. మహేశ్వరం భూముల విషయంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పాతబస్తీలోని మున్వర్ ఖాన్, ఖదీర్ ఉన్నిస్, సర్ఫాన్, సుకూర్ ఇళ్లలో ఈడీ అధికారులు సోదాలు కొనసాగుతున్నాయి. కాగా ఈ సోదాలకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.




## 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనున్న హైదరాబాద్

**శరవేగంగా పూర్తి చేస్తున్న అన్ని ఏర్పాట్లు**

**పాల్గొననున్న 140 దేశాలకు చెందిన అందమైన మహిళలు**

02





## 4 మరియు 7వ తరగతి విద్యార్థులకు కొత్త పుస్తకాలు

**తాజాగా ముద్రించిన పుస్తకాల విడుదల చేసిన ఎన్‌సీఈఆర్‌టీ**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్-ఎన్‌సీఈఆర్‌టీ తాజాగా ముద్రించిన పుస్తకాలను

మిగతా 2 లో



# టెన్త్ మెమోల విధానంలో మార్పులు



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): ఈనెల 30వ తేదీన పదవ తరగతి పరీక్షా ఫలితాలు వెలువడే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఫలితాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క విడుదల చేసే అవకాశం ఉందని టెన్త్ పరీక్షల విభాగం అధికారులు తెలిపారు. వాస్తవానికి టెన్త్ మూల్యాంకన ప్రక్రియ, మార్కుల కంప్యూటరీకరణ, పలు దఫాల పరిశీలన ప్రక్రియ వారం రోజుల క్రితమే పూర్తయింది. విద్యాశాఖ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదీనంలోనే ఉంది. ఈ కారణంగా ఆయన చేతుల మీదుగా ఫలితాలు విడుదల చేయించాలని అధికారులు భావించారు. ఆ సమయంలో సీఎం విదేశీ పర్యటనలో ఉన్నారు. దీంతో ఆయన వచ్చే వరకూ నిరీక్షించారు. ఇటీవల అధికారులు సీఎంను కలవగా, ఫలితాల విడుదల బాధ్యత డిప్యూటీ సీఎంకు అప్పగించినట్లు తెలిసింది. ఈనెల 30న భట్టి సమయం ఇచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా, ఫలితాలు వెలువడిన నెల రోజుల్లో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు.

**మెమోల్లో మార్పులు**

టెన్త్ మెమోల విధానంలో ప్రభుత్వం మార్పులు చేసింది. పరీక్ష ఫలితాలు వెలువడుతున్న తరుణంలో ఇందుకు సంబంధించి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకూ గ్రేడింగ్ విధానంలో మెమోలు ఇచ్చేవాళ్లు. ఇక నుంచి ప్రతి సబ్జెక్టులో గ్రేడింగ్‌తో పాటు, విద్యార్థి మార్కులు మోమోలో పొందుపరుస్తారు. ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ మార్కులు, జీపీఏ మెమోలో ఉంటాయని ఆ ఆదేశాల్లో వెల్లడించారు. ఇప్పటివరకూ విద్యార్థి ఆయా సబ్జెక్టులో సాధించిన మార్కుల ఆధారంగా గ్రేడ్లు ఇచ్చారు. దీనివల్ల ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థి ఎవరనే విషయం గుర్తించడం కష్టం. ఇప్పుడీ విధానాన్ని మార్చడంతో గ్రేడ్స్‌తో పాటు ఆయా సబ్జెక్టుల్లో ఎన్ని మార్కులు పొందారో మెమోలో ఉంటుంది. ప్రస్తుతం వార్షిక పరీక్ష ప్రతీ సబ్జెక్టుకు 80 మార్కులకు ఉంటుంది. మిగిలిన 20 అంతర్గత మార్కులుగా ఇస్తున్నారు. వచ్చే ఏడాది నుంచి అంతర్గత మార్కులను ఎత్తివేసేందుకు కూడా విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది.

## అనుభవం దృష్ట్యా నూతన సీఎస్‌గా రామకృష్ణా రావు



మొదటి పేజీ తరువాయి

నియమితులయ్యారు. ఈ మేరకు ఇవాళ ఆయన సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా, 1991 ఐఏఎస్‌కు బ్యాచ్‌చెందిన రామకృష్ణా రావు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖలో బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయబోతున్నారు. ఈ క్రమంలోనే ఆయన సుదీర్ఘ కాలం ఆర్థిక శాఖలో చేసిన సేవలను గుర్తించిన సర్కార్ అనుభవం దృష్ట్యా రామకృష్ణా రావును సీఎస్‌గా నియమించింది. ఆయన గతంలో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా కూడా విధులు నిర్వర్తించారు.

## నటుడు బాలకృష్ణతో పాటు 71 మందికి పద్మ అవార్డులు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన తొలి పౌర ఇన్వెస్టిచర్ వేడుకలో 2025 సంవత్సరానికి 71 మంది ప్రముఖులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం పద్మ అవార్డులను ప్రదానం చేశారు. వారిలో నలుగురికి పద్మ విభూషణ్, 10 మందికి పద్మ భూషణ్, 57 మందికి పద్మశ్రీ అవార్డులు ప్రదానం చేశారు. వైద్య, కళా రంగాలలో చేసిన కృషికి వరుసగా డి నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ సుబ్రమణ్యంలకు పద్మ విభూషణ్, ఎంటీ వాసుదేవన్ నాయర్, ఒసాము సుజుకిలకు మరణానంతరం పద్మ విభూషణ్ అవార్డులు ప్రదానం చేయగా, మరణానంతరం పద్మ విభూషణ్ అవార్డులు ప్రదానం చేశారు. పద్మ భూషణ్ అవార్డు పొందిన వారిలో నందమూరి బాలకృష్ణ, శేఖర్ కపూర్, భారత హాకీ జట్టు మాజీ కెప్టెన్ శ్రీజేష్ పిఆర్, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ మోడీకి మరణానంతరం అవార్డు ప్రదానం చేశారు. పద్మశ్రీ అవార్డు పొందిన వారిలో క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్, మాజీ ఎస్‌బిఐ చైర్మన్ అరుంధతి భట్టాచార్య, స్టీఫెన్ నాప్, రోను మజుందార్, క్లాసిక్ గాయకుడు డాక్టర్ కె ఒమన్ కుట్టి అమ్మ ఉన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా సహా కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. కళ, సామాజిక సేవ, ప్రజా వ్యవహారాలు, సైన్స్ మరియు ఇంజనీరింగ్, వాణిజ్యం మరియు పరిశ్రమ, వైద్యం, సాహిత్యం మరియు విద్య, క్రీడలు మరియు పౌర సేవ వంటి వివిధ విభాగాలు మరియు కార్యకలాపాల రంగాలలో ఈ అవార్డులను ప్రదానం చేస్తారు.పదమ్ శ్రీ అవార్డు గ్రహీత మరియు ఎస్బీఐ మాజీ చైర్మన్ అరుంధతి భట్టాచార్య ఆకాశవాణి న్యూస్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ, జనధన్ పథకాన్ని విస్తరించడంలో తన పాత్రకు ఈ గౌరవం లభించిందని అన్నారు. కళారంగంలో పద్మశ్రీ అవార్డును అందుకున్న మరో అవార్డు గ్రహీత రోను మజుందార్, తన కృషి మరియు అంకితభావాన్ని గుర్తించారని భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటక సంగీత గాయని డాక్టర్ కె. ఓమన్ కుట్టి అమ్మ కళారంగంలో చేసిన కృషికి పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. ఆమె ఆల్ ఇండియా రేడియోతో కలిసి పనిచేసిన రోజులను గుర్తుచేసుకున్నారు మరియు తన కెరీర్‌ను రూపొందించడంలో పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ సహకారాన్ని వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం పద్మ అవార్డులు అందుకున్న 71 మందిలో అమెరికన్ రచయిత స్టీఫెన్ నాప్ కూడా ఉన్నారు. ఆకాశవాణి న్యూస్‌తో మాట్లాడుతూ, తన పనిని గుర్తించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలో జరుగుతున్న అనర్థాలకు కేసీఆరే కారణం

మొదటి పేజీ తరువాయి

నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం జానారెడ్డి నివాసానికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి అక్కడ జానారెడ్డి, కేకే, వేం నరేందర్ రెడ్డితో కలిసి ఆదివారం శాంతి కమిటీ ఇచ్చిన ప్రతిపాదనలు, అపరేషన్ కగార్, శాంతి చర్చలు, కాల్పుల విరమణపై చర్చించారు. అనంతరం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ముఖ్యమంత్రి. ఆదివారం బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ అభద్రతా భావంలో అక్కసు వెల్లగక్కారని ఫైర్ అయ్యారు. ఆయన స్పీచ్ లో క్లారిటీ లేదన్నారు. కక్ష సాధింపు చర్యలకు నేను దగనని కేటీఆర్ పై కేసు అయినా ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా అన్నీ చట్ట పరిధిలోనే జరుగుతాయని చెప్పారు. కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించి అరెస్టు చేయించనన్నారు. కేసీఆర్ సభకు ఎన్ని బస్సులు అడిగితే అన్ని ఇచ్చాం. గతంలో ఆర్టీసి కూడా ఆదాయం వచ్చిందన్నారు. గతంలో బీఆర్ఎస్ హయంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వమంటే ఇవ్వకుండా అడ్డుకున్నారని విమర్శించారు. అవసరాలకు అనుగణంగా కేసీఆర్, మోడీ మాటలు మారుస్తున్నారని మండిపడ్డారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని, రెండు దేశాలను ఓడించిన ఘనత ఇందిరాగాంధీదేనన్నారు.

**మావోయిస్టులతో చర్చలకు శాంతి కమిటీ:**

మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తాని సీఎం చెప్పారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కేకే పార్టీలో చర్చిస్తారు. గతంలో మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపింది ఈ ఇద్దరనేనని చెప్పారు. ఇప్పుడు కూడ ఆ వ్యవహారం అంతా జానారెడ్డి, కేకే చూస్తారని చెప్పారు. ఆపరేషన్ కగార్ పై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని




అధిష్టానానికి పీస్ కమిటీ ప్రతిపాదనలు పంపిస్తామని చెప్పారు.దీనిపై మా పార్టీ నిర్ణయం తీసుకున్న తర్వాత ప్రభుత్వ విధానం ప్రక టిస్తామన్నారు.

**ఎమ్మెల్యేలకు స్వీట్ వార్నింగ్:**

ఎమ్మెల్యేలు హైదరాబాద్ లో టైమ్ పాస్ చేయడం సరికాదని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీలో ఓపిక ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నష్టపోతారు. రాహుల్ గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం అని మా ఇద్దరి మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని ఎవర్నీ నమ్మించాల్సిన పని లేదన్నారు. బయట ఎవరు ఏమనుకున్నా నేను పట్టించుకోనని చెప్పారు.

## 72వ మిస్ వరల్డ్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనున్న హైదరాబాద్

హైదరాబాద్, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం మరో అంతర్జాతీయ వేడుకలకు సిద్ధం అవుతోంది. 72వ మిస్ వరల్డ్-2025 పోటీలకు ఆతిథ్యం ఇవ్వడానికి హైదరాబాద్ నగరం అన్ని ఏర్పాట్లు శరవేగంగా పూర్తి చేస్తోంది. మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు నగరంలో ఈ ప్రతిష్మాత్మకమైన అందాల పోటీలు జరగనున్నాయి. ఈ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 140 దేశాలకు చెందిన అందమైన మహిళలు తరలిరానున్నారు. పోటీలో పాల్గొనే కంటెస్టెంట్స్ మే 6, 7 తేదీల్లో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. కాగా మిస్ వరల్డ్ పోటీల ప్రాముఖ్యతను చాటేందుకు ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవాతో పాటు మిస్ ఇండియా 2023 విజేత నందిని గుప్తా ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. పోటీలు ప్రారంభం కావడా నికి కేవలం 8 రోజులే సమయం ఉండటంతో, ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. నగరంలో అంతర్జాతీయ స్థాయికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌ను విజయవం తంగా నిర్వహించడానికి నిర్వాహకులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రపంచంలోని అందమైన మహిళలందరూ ఒకే వేదికపై సందడి చేయనున్న ఈ పోటీలు హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపును





తీసుకురానున్నాయి. ఈ అద్భుతమైన వేడుక కోసం నగర ప్రజలు ఎంతో ఆసక్తి గా ఎదురుచూస్తున్నారు.

# ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఆపరేషన్ కగార్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఆపరేషన్ కగార్ కొనసాగుతోందని నార్త్ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఐజీ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో మావోయిస్టుల ఉనికి పెద్దగా లేదని అన్నారు. ఆపరేషన్ కగార్ ప్రభావం కూడా తక్కువే అని చెప్పారు. మూడు నెలల్లో 250 మావోయిస్టులు లొంగిపోయారని స్పష్టం చేశారు. శాంతి చర్చల విషయమై ప్రభుత్వ ఆదేశాలను తప్పకుండా పాటిస్తామని అన్నారు. కాగా, మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని శాంతి చర్చల కమిటీ నేతలు ఆదివారం సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని కోరారు. దీనిపై సీఎం రేవంత్ మాట్లాడుతూ నక్సలిజాన్ని సామాజిక కోణంలో మాత్రమే చూస్తామని, శాంతి భద్రతల అంశంగా పరిగణించమని స్పష్టం చేశారు. మావోయిస్టులతో చర్చలు జరిపిన అనుభవం ఉన్న జానారెడ్డి సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సోమవారం కేంద్ర



ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్, శాంతి చర్చలు, కాల్పుల విరమణ తదితర అంశాలపై కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డితో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. గతంలో జానారెడ్డి హోంమంత్రిగా పనిచేసిన సమయంలో మావోయిస్టులతో చర్చలు జరిపిన అనుభవం ఉండటం వల్ల, ఆయన సలహాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కీలకంగా మారాయి.

## ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపేయాలి

మొదటి పేజీ తరువాయి

చేశారు. షరతులు లేకుండా చర్చలు జరుపాలని లేఖలో పేర్కొన్నారు. కాగా, తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కొన్నాళ్లుగా భద్రతా బలగాలు వరుస ఎన్‌కౌంటర్లకు దిగుతున్నారు. ఈ ఎదురుకాల్పుల్లో వందలాది మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారు. నిన్నా, మొన్నటివరకు ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కాల్పులు జరుపగా, తాజాగా భూపాలపల్లి సరిహద్దు వరకూ జల్లెడ పడుతున్నారు. మ-రోవైపు కర్రిగుట్టల్లోనూ వేట కొనసాగిస్తున్నారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ కగార్‌ను స్పీడప్ చేశారు. ఈ వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో మావోయిస్టులతో శాంతి చర్చలు జరగాలనే డిమాండ్ తెరపైకి తెచ్చారు. దీనిపై పలు రాజకీయ పార్టీల నేతలు సైతం స్పందించి ఎన్‌కౌంటర్‌ను ఖండించారు. శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

## పార్టీ లైన్ దాటి ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దు

మొదటి పేజీ తరువాయి

అధిష్ఠానం ఆదేశాలిచ్చినట్లు తెలిసింది. అయితే ఉగ్రదాడిపై కొంత మంది కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు వివాదస్పదంగా మారాయి, దీంతో కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. పహల్గాం అంశంపై భవిష్యత్తులో జరిగే ఏదైనా సమాచార మార్పిడి కాంగ్రెస్ ప్రకటించిన వైఖరికి కట్టుబడి ఉండాలని పార్టీ నాయకత్వం స్పష్టం చేసినట్లు తెలిసింది. ఉగ్రదాడిపై పలువురు కాంగ్రెస్ నాయకులు అడ్డదిడ్డంగా మాట్లాడటం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి వచ్చినట్లు పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## కేటీఆర్‌కు హైకోర్టులో భారీ ఊరట

మొదటి పేజీ తరువాయి


ముగిసింది. మూసీ ప్రక్షాళనలో ప్రభుత్వం అంచనా వేసిన బడ్జెట్ రూ.1.5 లక్షల కోట్లు పెద్ద స్కామ్ అని, అందులో రూ.25 వేల కోట్లను రేవంత్ రెడ్డి ఢిల్లీకి పంపిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యలు చేసినట్టు ఉట్నూరులో కేసు నమోదైంది. అలాగే మేడిగడ్డలో పర్మిషన్ లేకుండా డ్రోన్ ఎగుర వేశారని మరో కేసు నమోదు కాగా ఈ ఆరోపణలపై ఎలాంటి ఆధారాలు లేవని, వెంటనే ఈ కేసులను కొట్టి వేయాలంటూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు కేటీఆర్. ఈ పిటిషన్ ను విచారించిన కోర్ట్ ఇరువైపులా వాదనల అనంతరం సోమవారం తుది తీర్పు వెలువరించింది. కేటీఆర్ పై నమోదైన కేసుల్లో సరైన సాక్ష్యాధారాలు లేనందున కేసులను క్వాష్ చేస్తున్నామని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ వర్గాలు ఆనందంలో మునిగిపోయాయి.

## గాయపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గాయపడ్డారు. దీంతో ఆయన కొద్ది రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు. ఈ విషయాన్ని కేటీఆర్ స్వయంగా ట్విట్టర్ వేదికగా అభిమానులకు, శ్రేయోభిలాషులకు తెలియజేశారు. అంతేగాక త్వరలోనే తన పాదాలపై తాను నడుచుకుంటూ వస్తానని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ ట్విట్టర్ లో జిమ్ లో వర్కౌట్ చేస్తుండగా వెన్నుపూసలో సమస్య తలెత్తిందని తెలిపారు. దీంతో వైద్యులను సంప్రదించగా కోలుకునేందుకు కొద్ది రోజుల సమయం పడుతుందని, అప్పటివరకు బెడ్ రెస్ట్ అవసరం అని సూచించినట్లు చెప్పారు. చివరగా త్వరలోనే సొంత కాళ్లపై నడుచుకుంటూ వస్తానని ఆశిస్తున్నట్లు బీఆర్ఎస్ నేత రాసుకొచ్చారు. దీనిపై కేటీఆర్ అభిమానులు స్పందిస్తూ తమ నేత ఆరోగ్యం గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక కేటీఆర్ త్వరగా కోలుకోవాలని కామెంట్స్ పెడుతున్నారు.

## సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన సీఎం



మొదటి పేజీ తరువాయి

మాత్రం అవన్నీ పక్కన పెట్టి ఓ సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్ లో కావూరి హిల్స్ చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన పెయింటింగ్స్‌ను పరిశీలించి, నరేందర్ రెడ్డిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అందమైన పెయింటింగ్స్ వేయాలని కోరుకుంటున్నట్టు సీఎం తెలిపారు.

## 4 మరియు 7వ తరగతి విద్యార్థులకు కొత్త పుస్తకాలు

మొదటి పేజీ తరువాయి

విడుదల చేసింది. ఈ క్రమంలో 4 మరియు 7వ తరగతి విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరానికి కొత్త పాఠ్యపుస్తకాలు పొందనున్నారు. ఇందులో భాగంగా 7వ తరగతి సోషల్ పుస్తకంలో కొన్ని మార్పులు చేర్పులు చోటు చేసుకున్నాయి. %చీజజు=¬% 7వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకాల్లో మొగల్స్, ఢిల్లీ సుల్తానుల చరిత్రను తొలగించారు. వీటి స్థానంలో మగధ, మౌర్యులు, శాతవాహనులు, శుంగలు వంటి రాజ్యాలపై కొత్త చాప్టర్లను తీసుకొచ్చారు. నూతన జాతీయ విద్యా విధానం, నేషనల్ కరికులం ఫ్రేమ్‌వర్క్-2023లో ఈ కొత్త పుస్తకాలను రూపొందించారు. 'ఎక్స్‌ప్లోరింగ్ సొసైటీ:ఇండియా అండ్ బియాండ్, పార్ట్-1' పేరుతో ఉన్న ఈ పుస్తకంలో మహాకుంభమేళా తో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రస్తావించారు. ఇదిలా ఉంటే పాత పాఠ్యపుస్తకంలో పర్షియన్ చరిత్రకారుడు మిన్హాజ్-ఇ-సిరాజ్, మొఘల్ చక్రవర్తి బాబర్ మరియు హిందూస్తాన్ మరియు హింద్ అనే పదాలను ఉపయోగించిన 14వ శతాబ్దపు కవి గురించి ప్రస్తావించగా, కొత్త పాఠ్యపుస్తకంలో భారత్ మరియు భారతదేశం యొక్క మూలాలు ప్రస్తావించబడ్డాయి.

# ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి

**అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి**



ములుగు జిల్లా, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండల స్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు. వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు అని, దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కీటగిరిలు (లిస్టు లు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్-1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్-2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్-3 కేటగిరిలో అర్హతలు లేని వారి గా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరుపేదలను మొదటి దశలో ఎంపిక చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి డి సూర్య నారాయణ, ఏ పి డి వెంకట నారాయణ, ఎంపీడీవోలు, ఎంపి ఓ లు, గ్రామ పంచాయితి ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ని విమర్శించే స్థాయి మంత్రి సీతమ్మకు లేదు

**ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు**

**బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి**

**రజితోత్సవ సభ చూసి మంత్రులు మతి భ్రమించి మాట్లాడుతున్నారు**

**కెసిఆర్ స్పీచ్ లో పసలేనప్పుడు మీకెందుకు ఉలిక్కిపాటు**



ములుగు, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): సోమవారం ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ నిన్న జరిగిన కేసీఆర్ స్పీచ్ లో పసలేనప్పుడు ఉలికిపాటు ఎందుకు సీతమ్మ పసలేనిది కేసీఆర్ గారి స్పీచ్ లో కాదు. మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పస లేదుసీతమ్మ. రైతు రుణమాఫీ ఏమైంది, రైతు బంధువు ఏమైంది, మహిళలకు 2500 రూపాయలు ఏమైనాయి మంత్రి సీతమ్మ గారు. ఇవేం గుర్తుకు లేకుండా మాట్లాడడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను. బిఆర్ఎస్ పార్టీ ఫ్రీ బస్ పథకానికి వ్యతిరేకం కాదు. నీవు సానుభూతి రాజకీయాలు చేయకు. ఫ్రీ బస్ పథకం అమలులో మహిళలకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి బిఆర్ఎస్ పార్టీ మాట్లాడుతుందే తప్ప, మరొకటి కాదు. అధికారంలోకి వచ్చాక సీతమ్మ పెద్ద పెద్ద కార్ల కాన్వాయ్ లో ప్రయాణిస్తే ఏం తెలుస్తది మహిళల సమస్యల గురించి ఎప్పుడైనా మాట్లాడినవా? లేదా చర్చించావా. ములుగు నియోజకవర్గంలో మేము పనులు చేస్తే మీరు శంకుస్థాపనలు చేయడం తప్ప మీరు చేసింది ఏమి లేదని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రాస మల్ల సురేందర్, మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రరమణయ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, గొర్రె సమ్మయ్య, బైకాని సాగర్, మెర్గు సంతోష్, ఇరుప విజయ, పుర్రి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు పరిశీలన

**పెద్దమండడి తహసిల్దార్ సరస్వతి**



పెద్దమండడి ఏప్రిల్ 28 తీన్మార్ న్యూస్ : పెద్దమండడి మండలం వెల్టూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలను సేకరించి తహసిల్దార్ సరస్వతి సర్వే నిర్వహించారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ధ్రువపత్రాలను, ఇళ్ల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సరస్వతి మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులకు గ్రామాలలో సర్వే నిర్వహిస్తున్నామని,మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... పేదల సొంతింటి కల నిజం చేసేందుకు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేసిందని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరస్వతి, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి, పంచాయతీ సిబ్బంది, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చందు రెడ్డి, రామచంద్రయ్య, గుండెల ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ మల్లికార్జున్, వడ్డే శేఖర్, దయ్యాల శేఖర్, గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మే డేను జయప్రదం చెయ్యండి

**గట్టమ్మ జీపీ కార్మికుల మండల అధ్యక్షురాలు**



పెద్దమండడి ఏప్రిల్ 28 తీన్మార్ న్యూస్ : మే 1న (గురువారం) జరిగే కార్మిక వర్గం, పెద్ద ఎత్తున పాల్గొని అమరులైన కార్మికులకు జ్ఞాపకంగా జెండా ఎగురవేసి, అట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షురాలు గట్టమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికుల హక్కుల కోసం జరిగిన మహత్తరమైన పోరాటం, అమరవీరుల స్ఫూర్తితో అవతరించిన ఎర్రజెండా ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పోరాటాలు, విజయాలు సాధించిందన్నారు. నేటి పాలకులు కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్న వారిపై పోరాటాలపై సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. త్యాగాలు చేసి, అమరులైన వారిని స్మరించుకుంటూ భవిష్యత్ పోరాటాలకు బాటలు వేయడానికి గత జ్ఞాపకాలు నెమరు వేసుకొని కార్మికుల ఉద్యమ నాయకులు చేసిన పోరాటాలను స్మరించుకుంటూ జరుపుకునే మే డే, కార్యక్రమంలో పెద్ద ఎత్తున పెద్దమండడి మండల పరిధిలోని అన్ని గ్రామాల కార్మికులు పాల్గొని మే డే ను జయప్రదం చేయాలని పిలిమినిచ్చారు. మే డే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక, వ్యతిరేక, విధానాలపై సంఘటితంగా పోరాటాలు చేయాలని పెద్దమండడి మండల కార్మిక విభాగం అధ్యక్షురాలు గట్టమ్మ పిలుపునిచ్చారు.

## ఎస్జీఎఫ్ జాతీయస్థాయి బాక్సింగ్ కోచ్ గా రమేష్



ములుగు, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జీ.ఎఫ్) జాతీయస్థాయిలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాక్సింగ్ టీంకు కోచ్ గా ములుగు జిల్లాకు చెందిన మామిడిపెల్లి రమేష్ ఎంపికయ్యారు. ఈ నెల 30 నుండి మే 5 వరకు ఢిల్లీలోని ఛత్రసల్ స్టేడియంలో జరిగే 68వ (ఎస్.జీ.ఎఫ్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొనే U-19 బాలికల బాక్సింగ్ టీంకు కోచ్ గా రమేష్ వ్యవహరించనున్నారు, ఈ సందర్భంగా రమేష్ ను పలువురు అభినందించారు.

## భూ సమస్యలు పరిష్కారానికి భూ భారతి చట్టం సులభం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): భూ సమస్యలు పరిష్కారానికి భూ భారతి చట్టం సులభం మరియు పారదర్శకమైనదని

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం పలిమెల మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన భూ భారతి చట్టం యొక్క ప్రాముఖ్యతను పవర్ పాయింట్ ద్వారా వివరించి ప్రజలు అడిగిన సమస్యలకు సమాధానాలు తెలియచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ

సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ సత్వర సేవలు భూ భారతి చట్టం ద్వారా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. భూ సమస్యలు పరిష్కారానికి దరణిలో సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ భూ భారతి చట్టంలో క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి సమస్యలకు పరిష్కార మార్గం చూపుతారని అన్నారు. భూ సమస్యలు పరిష్కారానికి ప్రజలకు సులువువైన, సులభతర పారదర్శకంమైన చట్టం అందుబాటులోకి తేవాలని. ప్రభుత్వం నిపుణుల వేసి దేశ వ్యాప్తంగా కమిటీ విచారణ చేసి నూతన భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు తెలిపారు. ఈ చట్టం ద్వారా అప్పీలు వ్యవస్థ అందుబాటులో ఉంటుందని, అప్పటికి న్యాయం జరగకపోతే ల్యాండ్ ట్రిబ్యునల్ ద్వారా సామాన్యులకు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించనున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న ధరణి వలన రెవెన్యూ అధికారులకు పవర్స్ లేకపోవడం వల్ల సమస్యలను పరిష్కరించలేకపోయారని, సామాన్య ప్రజలు సివిల్ కోర్టు తదితర మార్గాల ద్వారా న్యాయం పొందలేక సమస్యలు అలాగే ఉండిపోయాయని అన్నారు. నూతన భూ భారతి ఆర్.ఓ.ఆర్ చట్టం- 2025 ద్వారా భూ సమస్యలు. పరిష్కారానికి సెక్షన్ల వారిగా ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా ఏదైనా సమస్య వచ్చినప్పుడు దరఖాస్తులు స్వీకరించి ఇరు వర్గాల వారికి నోటీసులు జారీ చేసి క్షేత్రస్థాయిలో విచారణ చేసి సమస్యను పరిష్కరించడం కోసం తహసిల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి, కలెక్టర్ స్థాయిలలో నిర్ణీత సమయంలో రైతుల న్యాయం జరిగేలా చట్టం రూపొందించారని అన్నారు. ప్రస్తుతం అన్ని స్థాయిలలో రైతులకు అప్పీల్ (దరఖాస్తులు ) చేసుకునే అవకాశం ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు. అందుకోసం ప్రభుత్వం క్షేత్రస్థాయిలో గ్రామ పరిపాలన అధికారులను, సర్వేయర్లను నియమించడం కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించుకోవడం కోసం పకడ్బందీ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగుతున్నామని రైతులు, ప్రజలు, అన్ని వర్గాల వారు ఈ నూతన రెవెన్యూ చట్టం పై అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ అవగాహన సదస్సులో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసిల్దార్ అనిల్, ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు, కేంద్రాల నిర్వహణపై కలెక్టర్ కమీక్షా



మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కే.వీరబ్రహ్మాచారి, వ్యవసాయ శాఖ, సహకార శాఖ, ఐకెపి, పౌరసరఫరాల శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ, మార్కెటింగ్, రవాణా సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్ల లో వేగం పెంచాలని సెంటర్లలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, ప్యాడి క్లీనర్ ఎలక్ట్రానిక్ సంబంధిత మిషన్లు అందుబాటులో ఉంచుకోవాలని, సూచించారు. కేంద్రాల నిర్వహణ రైతులకు సౌకర్యాలు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోలు జిల్లాలో విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్ఎస్ఓ మరియన్న, వ్యవసాయ శాఖ ఏడి ఏ మురళి, మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు, మెప్మా విజయ, నలిని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు ఏఐ శిక్షణను ఆకస్మికంగా తనిఖీ చేసిన గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు గుగులోత్ దేశి రామ్



మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాటశాల పరిధిలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు విద్యారంగంలో కృత్రిమ మేధ (ఏఐ) శిక్షణ పై గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు దేశీరాం ఆకస్మిక తనిఖీ చేశారు. మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో గల గిరిజన ఆశ్రమ మరియు ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న 360 మంది ఉపాధ్యాయులకు మరియు 109 సి ఆర్ టి లకు విద్యారంగంలో కృత్రిమ మేధ (ఏఐ) పాత్ర పై జూమ్/వెబెక్స్ ఆన్లైన్ నిర్వహించారు. ఈ సందర్బంగా సోమవారం గణిత శాస్త్రం ఉపాధ్యాయులు జి. భద్రు శిక్షణను గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు గుగులోత్ దేశి రామ్ గణిత శాస్రం ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృత్రిమ మేధ (ఏఐ) శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణికి 53 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 53 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 53 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 20, గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 06, ఇతర శాఖలకు సంబంధించినవి 19 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పక్కాగా పోషణ పక్షం

**ఘనంగా పోషణ పక్షం ముగింపు కార్యక్రమం**

**కలెక్టర్ దంపతుల చేతుల మీదుగా గర్భిణీలకు శ్రీమంతం**

**చిన్నారులకు అన్న ప్రసన్న, గ్రాడ్యుయేషన్ పట్టాలు అందచేత**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): విద్యార్థుల్లో పోషక లోపం లేకుండా చేపట్టిన పోషణ పక్షం కార్యక్రమాన్ని జిల్లా లో విజయవంతం గా పూర్తి చేసారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో..

జిల్లా మహిళా, పిల్లల, దివ్యాంగుల మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోషణా పక్షం ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ పోషణ పక్షం కింద వివిధ కార్యక్రమాలు ఈ నెల 8 నుండి 22 వరకు జిల్లా లో చాలా ఘనంగా జరిగాయాన్నారు. స్వయం పరిశుభ్రత , రక్త హీనత, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో విస్తృతంగా అంగన్వాడీ నిర్వాహకులు అవగాహన కల్పించారన్నారు. ప్రయివేట్ కి దీటుగా.. మన అంగన్వాడీ స్కూల్ లో ప్రి ప్రైమరీ బోధన చాలా మెరుగు పడిందన్నారు. అంగన్వాడీ టీచర్ లు చాలా అప్ డేట్ అయ్యి చిన్న పిల్లలు లకు ఆసక్తి కరంగా బోదిస్తూన్నరన్నారు. అంగన్వాడీ సెంటర్ లో నమోదు కానీ వారు స్వయం గా వెబ్ సైట్ ద్వారా వివరాలను సమర్పించి మీకు దగ్గర గా ఉండే అంగన్వాడీ కేంద్రాలలో నమోదు కావచ్చన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థలో ఉన్నంత మానటరింగ్ విధానం..ప్రయివేట్ విద్య సంస్థ లలో లేదన్నారు. పోషకాహారం ఇవ్వడం తో పాటు.. ఉన్నతమైన విద్య ... కేవలం ప్రభుత్వ పాఠశాల లలోనే దొరుకుతుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా..

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో నమోదు చేసుకున్న గర్భిణీ లకు కలెక్టర్ దంపతులు రిజ్వాన్ బాషా షేక్, సయ్యద్ అఫ్రీన్

చేతుల మీదుగా సామూహిక శ్రీమంతం, 6 నెల లు నిండిన పిల్లలకు అన్న ప్రాసన్న, అంగన్వాడీ ప్రి ప్రైమరీ స్కూల్ లోని 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ని నిర్వహించారు అలాగే.. 9 మంది దివ్యంగులకు ఆర్థిక ప్రోత్సాహం కింద ఒక్కొక్కరికి 50,000 చొప్పున చెక్కులను అందించారు. ట్రాన్సజెండర్ వెల్ఫేర్ యాక్ట్ కింద జిల్లా లో దరఖాస్తు చేసుకున్న 7 గురి ట్రాన్స్ జెండర్ లకి గుర్తింపు కార్డు, ట్రాన్సజెండర్ సర్టిఫికెట్ ను అందించారు. ఈ కార్యక్రమం లో %ణబొ% ఫ్లోరెన్స్, డి ఎమ్ ఎచ్ ఓ మల్లిఖార్జున్, జిల్లా చేనేత, జౌలి శాఖ అధికారిని చౌడే శ్వరి, సి డి పి ఓ లు, సూపర్ వైజర్లు,అంగన్వాడీ టీచర్ లు పాల్గొన్నారు

# తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్

## గ్రూప్-1 పిటిషనర్లు 20వేల జరిమానా

**హైదరాబాద్ ,ఏప్రిల్28 :** గ్రూప్-1 పై పిటిషన దాఖలు చేసిన పలువురికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అంతేగాకుండా జరిమానా కూడా విధించింది. తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్ దాఖలు చేసిన గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు రూ. 20వేల జరిమానా విధించింది. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. టీ-జీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనం లో అవకతవకలు చోటు-చేసుకున్నాయంటూ మొత్తం 19 మంది పిటిషన్ దాఖలు చేశారు. మెమోకు, వెబ్‌సైట్‌లోని మార్కులకు తేడాలున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. రీవాల్యుయేషన్ చేసి మార్కులు పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సోమవారం విచారణ చేపట్టారు. పిటిషనర్లు తప్పుడు ప్రమాణ పత్రాలు దాఖలు చేశారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ప్రాథమిక వివరాలను పరిశీలించిన న్యాయస్థానం.. అభ్యర్థులు తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని పేర్కొంది. వాస్తవాలను దాచిపెట్టి కోర్టును తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్లపై చర్యలు తీసుకోవాలని జ్యుడీషియల్ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది.

# పరీక్షల్లో ఫెయిల్‌అవుతానన్న భయం

## ఉరేసుకుని టెన్త్ విద్యార్థి బలవన్మరణం



**హైదరాబాద్,ఏప్రిల్ 28 :** నగరంలోని అల్వాల్, వెస్ట్ వెంకటాపురంలో విషాదం చోటుచేసుకుంది. పరీక్షల్లో విఫలమవుతాననే భయం ఓ లేత ప్రాణాన్ని బలితీసుకుంది. వర్గల్ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో పదో తరగతి చదువుతున్న సంజయ్ కుమార్ (15), ఫలితాల వెల్లడికి ముందే తీవ్రమైన ఆందోళనకు గురయ్యాడు. ఇటీవలే టెన్త్ పరీక్షలు ముగియడంతో సంజయ్ సెలవుల కోసం ఇంటికి వచ్చాడు. అయితే, మరో రెండు రోజుల్లో ఫలితాలు రానున్నాయనే వార్త అతని మనసులో భయాన్ని నింపింది. స్నేహితులు చెప్పిన మాటలు మరింత కలవరపెట్టడంతో, పరీక్షల్లో తప్పకుండా ఫెయిల్ అవుతాననే నిర్ణయానికి వచ్చేశాడు. ఈ భయంతోనే ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని తన జీవితాన్ని ముగించాడు. చిన్న వయసులోనే సంజయ్ తీసుకున్న ఈ తీవ్రమైన నిర్ణయం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. మార్కులు, ఫలితాలు కేవలం ఒక అంచనా మాత్రమేనని, జీవితం వాటికి ఎంతో అతీతమైనదని చెప్పే ప్రయత్నం చేయడంలో సమాజం ఎక్కడో విఫలమైందని ఈ ఘటన గుర్తుచేస్తోంది. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి, ఫలితాల భయం ఎంత తీవ్రంగా ఉంటుందో ఈ ఉదంతం కళ్లకు కడుతోంది. సంజయ్ మరణం అతని కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగిల్చింది. ఈ దుఃఖ సమయంలో వారిని ఓదార్చడం ఎవరి తరమూ కాదు. ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని నింపడం, పరీక్షలను కేవలం ఒక మైలురాయిగా చూడటం నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా

**తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు**

**అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించినకెసిఆర్**

**కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్,కెమటిరెడ్డి**



**నల్గొండ,ఏప్రిల్28 :** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ. 10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్ధం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటు-ప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ. 1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ. లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు- ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోందని ఉత్తమ్ అన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో నాణ్యత, పరిశుభ్రతను పాటించాలి

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**క్యాంటీన్ ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**




హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో నాణ్యమైన భోజనం అందించాలని, పరిశుభ్రతను పాటించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంగణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ( డిఆర్డిఓ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్ లోని ఆహార పదార్థాలను పరిశీలించారు. క్యాంటీన్ నిర్వహకులతో మంత్రి మాట్లాడారు. అనంతరం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుచేసిన ప్రదేశం ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం కాబట్టి మంచి ఆహారంతో పాటు పరిశుభ్రతను పాటిస్తూ ప్రత్యేకతను చాటాలన్నారు. అనంతరం ప్రయాణ ప్రాంగణంలో ఉన్న ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ అధికారులు, ఆర్టీసీ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు



వరంగల్ జిల్లా, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, పిడి హౌసింగ్ గణపతిలు పాల్గొని ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులుహస్వీకరించారు. ప్రజావాణిలోహశాఖల వారీగా 136 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ శాఖ సమస్యలపై 48, గృహ నిర్మాణ శాఖ హౌసింగ్ 43 దరఖాస్తులు, మిగతా శాఖలకు సంబంధించిన 45 దరకాస్తులు స్వీకరించి, ఆయా దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ వెంటనే పరిష్కరించాలనిహఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధితహజిల్లా అధికారులు, ప్రజలు తదితరులుహపాల్గొన్నారు

# రా రైస్ బియ్యం ఇవ్వలేము

**రైస్ మిల్లులకు ధాన్యం దించుకుంటే దివాలా తీసే పరిస్థితి ఉంది**

**సమస్య పరిష్కరించాలని గ్రీవెన్స్ సెల్లో కలెక్టర్ కు వినతి**

**రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్**

ములుగు, ఏప్రిల్ 28 (తీన్మార్ న్యూస్): రబి సీజన్ కు సంబంధించిన ధాన్యం నుండి కేవలం ఎప్పుడైనా బాయిల్డ్ బియ్యం మాత్రమే ఇచ్చే వాళ్ళం కానీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పేద ప్రజలకు ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో ఈ కాలంలో వచ్చే సన్నధాన్యం నుండి సన్న బియ్యం ఇవ్వాలని మిల్లర్లు కూడా రా రైస్ ఇవ్వాలని నిబంధనలు పెట్టింది, కానీ ఈ కాలంలో వచ్చేటువంటి ఇక్కడ పండించే ప్రతి రైతుకు బాయిల్డ్ బియ్యం అవుతాయి రా రైస్ కావు అని ప్రతి ఒక్కరికి తెలుసు అయినను సివిల్ సప్లై అధికారులు మిల్లర్లపై ఒత్తిడి చేసి దిగుమతి చేసుకొని రా బియ్యం పెట్టాల్సిందే అని ఇబ్బందులకు గురి చేస్తున్న క్రమంలో సోమవారం ములుగు జిల్లా కలెక్టర్ ని కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ లో జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్క రైస్ మిల్లర్ వచ్చి ఇప్పుడు వచ్చే దాన్యం నుండి రా రైస్ బియ్యం ఇవ్వలేము అని అధికారుల ఒత్తిడి మేరకు ధాన్యం దించుకుంటే పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఉందని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కార్యదర్శి సహోదరు రెడ్డి కోశాధికారి ఎలగందుల మోహన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి అక్కల రగోతం సహాయ కార్యదర్శి దేగల భద్రయ్య వియన్ రెడ్డి మరియు జిల్లాలోని సీనియర్ రైస్ మిల్లర్లు అందరూ పాల్గొన్నారు



# భారత్‌పై విషం కక్కుతున్న పాక్ యూట్యూబ్ చానెళ్లు

### డాన్, జియో న్యూస్ వంటి యూట్యూబ్ చానెళ్లపై నిషేధం

### పహల్గామ్ దాడిపై బిబిసి వార్తకు కూడా ఖండన




**న్యూఢిల్లీ,ఏప్రిల్ 28 :** భారత్ గురించి 'తప్పుడు, రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను' ప్రసారం చేస్తున్నాయనే ఆరోపణపై 16 పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. అదే సమయంలో పహల్గామ్ దాడిపై బిబిసి ప్రసారం చేసిన వార్తకు కూడా కేంద్రం తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేసిందని అధికారులు సోమవారం వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక పట్టణం పహల్గామ్ మైదాన ప్రాంతంలో ఈ నెల 22వ ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది. ఆ దాడిలో పర్యాటకులతో సహా 26 మంది వ్యక్తులు హతులైన విషయం విదితమే. ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొన్న బిబిసి ప్రసారం చేసే వార్తలను విదేశాంగ మంత్రిత్వశాఖ పర్యవేక్షించనున్నదని అధికారులు తెలిపారు. కేంద్రం నిషేధించిన పాక్ యూట్యూబ్ చానెళ్లు డాన్ న్యూస్, ఇర్షాద్ భట్టి, సమా టివి, ఎఆర్‌వై న్యూస్, బిఒఎల న్యూస్, రఫ్తార్, ది పాకిస్తాన్ రెఫరెన్స్, జియో న్యూస్, సమా స్పోర్ట్, జిఎన్ఎన్, ఉజెయిన్ క్రికెట్, ఉమర్ చీమా ఎక్స్‌క్లూజివ్, ఆస్మా షిరాజి, మునీబ్ ఫారూఖ్, సునో న్యూస్, రజీ నామా. 'జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్ర దాడి ఘటన నేపథ్యంలో భారత్‌పైన, దాని సైన్యం, భద్రతా సంస్థలపైన రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను. అసత్య, తప్పుదోవ పట్టించే కథనాలను ప్రసారం చేస్తున్నందుకు పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం నిషేధించింది' అని అధికారులు వివరించారు. పహల్గామ్‌లో ఇటీవలి భీకర ఉగ్ర దాడికి సంబంధించి ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ బిబిసి ప్రచురించిన ఒక కథనంపై భారత ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ దాడిని

'తీవ్రవాదుల దాడి'గా అభివర్ణించడాన్ని కేంద్రం ఆక్షేపిస్తూ, బిబిసి పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తోందని ఆరోపించింది. విదేశాంగ శాఖ ఈ మేరకు బిబిసి భారత్ విభాగం అధిపతి జాకీ మార్టిన్‌కు లేఖ రాసింది. 'కాశ్మీర్‌లో దాడి తరువాత భారతీయులకు వీసాలనే పాకిస్తాన్ రద్దు చేసింది' అనే శీర్షికతో బిబిసి ప్రచురించిన కథనంలో పహల్గామ్ ఘటనను ఉగ్రవాద చర్యగా పేర్కొనడానికి బదులు 'మిలిటెంట్ దాడి' అని ప్రస్తావించడంపై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది వాస్తవాలను వక్రీకరించడమేనని, బాధితుల పట్ల అగౌరవాన్ని సూచిస్తుందని కేంద్రం తన లేఖలో పేర్కొన్నది. ఉగ్ర దాడి తీవ్రతను తగ్గించి చూపే యత్నం చేశారని ప్రభుత్వం విమర్శించింది. వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలని బిబిసికి సూచిస్తూ, ఈ నెల 22న పహల్గామ్‌లో జరిగిన దాడికి సంబంధించిన పూర్తి వివరాలను కూడా విదేశాంగ శాఖ తన లేఖతో పాటు- పంపింది. 'ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొనడంపై బిబిసికి ఒక లేఖ పంపడమైంది. ఎంఇఎ విదేశీ ప్రచార విభాగం బిబిసి వార్త పంపే తీరును పర్యవేక్షించనున్నది' అని అధికారి ఒకరు తెలియజేశారు. ఆ రోజు పట్టపగలు, రద్దీగా ఉన్న ప్రాంతంలో ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఆ ఘటనను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి కూడా.

# పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

### కాశ్మీర్ అసెంబ్లీలో సిఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు

### మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ



**శ్రీనగర్,ఏప్రిల్28 :** పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేకపోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు.పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయిపహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టు-కొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటన్నారు. ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. ఇది దానికి ఆరంభం. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదు. మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం.. కానీ, మాకు ప్రజల మద్దతు అవసరం అని అబ్దుల్లా అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రిగా వారి కాపాడలేకపోయానన్నారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది. ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రశంసించారు. అలాగే ఉగ్రవాద దాడిని ఖండించారు. అఖిలపక్ష సమావేశాన్ని పిలిచినందుకు ముఖ్యమంత్రిని, ప్రత్యేక సమావేశాన్ని పిలిచినందుకు అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్‌ను ప్రశంసించారు.

# ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

### పైసా ఖర్చు లేకుండా రైతులకు సాయం

### భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

**భద్రాచలం,ఏప్రిల్ 28 :** ఆనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో పరిష్కారం దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం - 2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా జీవిస్తుంటే మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని అన్నారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం వలన తరతరాలుగా కొన్ని ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం అన్నారు. గిరిజన ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ-ని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఆ కమిటీ- గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజ్, తెలుపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్‌డిఓ మధు, హౌసింగ్ పిడి శంకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు. పటిష్ఠమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి అధికారి కూడా రైతు కుటుంబం నుంచే వచ్చినవారే ఉంటారు. వారి కష్టాలు తెలుసు కాబట్టి వాళ్లను ఇబ్బంది పెట్టకుండా సమస్య పరిష్కరించాలి. ఈ ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టు-కుంది. తొలి విడతలో అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తున్నాం. విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.



#### అధికారం పోయినా అహంకారం తగ్గలేదు

#### కెసిఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి పొంగులేటి

అధికారం కోల్పోయినా కెసిఆర్‌కు ఇంకా అహంకారం తగ్గలేదని, కడుపు నిండా విషం నింపుకొని..మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిప్పులు చెరిగారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా, వర్గల్ మండలం, శాకారం టిజిఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయనతోపాటు- మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన దేవత సోనియా గాంధీకి సాష్టాంగ ప్రణామం చేసిన కెసిఆర్.. కాలం తిరగబడి ప్రజలు బుద్ధి చెప్పడంతో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానాను నిండా ముంచిన కెసిఆర్ కనీసం గ్రామస్థాయి సర్పంచులకు కూడా బిల్లు ఇవ్వకపోగా, తప్పును తమపై నెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నియంతలా వ్యవహరించిన కెసిఆర్ సొంత పార్టీ ఎంఎల్ఎలను కూడా కలిసేందుకు ఒప్పుకోలేదని వ్యాఖ్యానించారు. ఇపుడు తగుదునమ్మా అంటూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రైతులు ఆత్మగౌరవంతో బ్రతికేందుకే తాము భూ భారతి చట్టం తీసుకువచ్చామని, తమ అక్రమాలు బయటపడతాయనే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. తాము రైతులకురూ.2 లక్షల రుణమాఫీ చేసినందుకా, మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నందుకా, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నందుకా, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నందుకా, మీ ఏడుపులు, పెడబొబ్బలు అంటూ కెసిఆర్ ను ప్రశ్నించారు. రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టు-కోగా, గజ్వేల్ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కేటాయిస్తున్నట్లు- తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మనూ చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షుడు తుకుంట నర్సారెడ్డి, డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, నాయకుడు భూమ్ రెడ్డి ఎలక్షన్ రెడ్డి, గజ్వేల్, వంటిమామిడి, కొండపాక మార్కెట్ కమిటీ- ఛైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌డిఓ చంద్రకళ, తహసిల్దార్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కళలపై వేసవి శిబిరం ప్రారంభం

### కళలపై అవగాహన పెంచుకోవాలన్న అధికారులు

**హైదరాబాద్,ఏప్రిల్ 28 :** హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ లో ఉన్న గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థలో గిరిజన కళలపై పాఠశాల విద్యార్థుల కోసం వేసవి శిబిరం ప్రారంభమైంది. మే 7వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిబిరాన్ని గిరిజన గురుకుల సంస్థల కార్యదర్శి సీతాలక్ష్మి ప్రారంభించారు. ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ... ఈ వేసవి కాలంలో ఇంట్లో ఉంటూ సెల్ ఫోన్లు వాడుతూ ఉండడం వల్ల ఆరోగ్యం, మనసు రెండూ చెడిపోతాయని, కాబట్టి హైదరాబాద్ ప్రాంతవాసులకు కూడ అందుబాటులోకి వచ్చిన ఈ గిరిజన కళా వేసవి శిబిరాన్ని అరుదైన అవకాశంగా తీసుకొని గిరిజన కళలు, సంస్కృతిపై అవగాహన, సాధికారత పెంచుకోవాలని హితవు పలికారు. ఇలా తొలిసారి గిరిజన కళలపై హైదరాబాద్ లో వేసవి శిబిరాన్ని ఏర్పాటు- చేస్తున్న గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థను అభినందించారు. కార్యక్రమంలో మరో అతిథిగా పాల్గొన్న గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే గిరిజన కళలను అభివృద్ధిపరుచుకున్నామన్నారు. గిరిజన సహకార సంస్థ జనరల్ మేనేజర్ సీతారామ్ సంస్థ మార్కెట్లోకి తెచ్చిన గిరిజన ఆహారం ప్రత్యేక విలువల గురించి చెప్పి విద్యార్థులకు, తల్లిదండ్రులకు అందజేశారు. గిరిజన పరిశోధన సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల రానున్న ఎనిమిది రోజులలో విద్యార్థులు ఏయే కళలను నేర్చుకోనున్నారో వివరించారు. తెలంగాణ గిరిజన సంస్కృతి, కళల ప్రాధాన్యం, వాటిని ఎలా నేర్చుకోవాలో వివరిస్తూ గిరిజన మ్యూజియం క్యురేటర్ డా. ద్యావనపల్లి సత్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో ఇంజనీర్ హేమలత, ఆర్గనైజర్స్, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధాన్య కొనుగోళ్లు చేపట్టండి

### కొనుగోలు కేంద్రాల్లో పేరుకుంటున్న ధాన్యం




**నిజామాబాద్,ఏప్రిల్28 :** సకాలంలో ధాన్యం కొనుగోళ్లు జరగక పోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రోజుల తరబడి రైతులు తమ ధాన్యంతో పడిగాపులు కాస్తున్నా, పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అకాల వర్షాలు వారిని ఆందోళనకు గురిచేస్తోంది. లారీ కాంట్రాక్టర్లు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. నిజామాబాద్ జిల్లాలో అన్నదాతలు పండించిన బంగారం కుప్పలు తెప్పలుగా కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయింది. ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ ధాన్యం రాశులు కళ్లెదుటే క్షీణిస్తుంటే రైతుల గుండెలు మాత్రం ఆందోళనతో కొట్టుకుంటున్నాయి. దీనికి కారణం లారీల కొరత.. ధాన్యాన్ని తరలించేందుకు లారీలు అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యం కుప్పలతో నిండిపోయాయి. ధాన్యం తరలింపునకు వినియోగించాల్సిన లారీలను నల్ల మట్టి, ఇసుక వంటి ఇతర వ్యాపారాలకు మళ్లిస్తుండటంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాన్ని, నష్టాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడుతున్నారు. ఒక్కో గింజను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఎన్నో కష్టనష్టాలకోర్చి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు పడుతున్న బాధ వర్ణనాతీతం. సమయానికి ధాన్యం తరలింపు జరగకపోవడంతో నాణ్యత తగ్గిపోతోంది. మరోవైపు అప్పులు తెచ్చి వ్యవసాయం చేసిన రైతులు వాటిని తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసింది బాగానే ఉంది. కానీ, ధాన్యం తరలింపునకు సరైన వ్యవస్థ లేకపోతే ఈ కేంద్రాలు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయి..? లారీ కాంట్రాక్టర్ల స్వార్థపూరిత చర్యలకు అడ్డుకట్ట వేయకపోతే, రైతుల కష్టాలు ఇలాగే కొనసాగుతాయి. ఇప్పటి-కై-నా అధికారులు స్పందించి, తక్షణమే లారీలను అందుబాటు-లోకి తెచ్చి ధాన్యం తరలింపునకు చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటు-న్నారు. లేదంటే, పండించిన పంట కళ్లెదుటే మట్టిపాలై, వారి జీవితాలు మరింత దుర్భరంగా మారే ప్రమాదం ఉంది.

# అంగన్‌వాడీల్లో పిల్లల శాతం పెరగాలి

### నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పనిచేయాలి

### అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క స్పష్టీకరణ




**హైదరాబాద్,ఏప్రిల్ 28 :** మహిళా శిశు సంక్షేమ శాఖలోని అన్ని విభాగాలు నిర్దిష్ట గడువును నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. చివరి నిమిషంలో నిర్ణయాలు తీసుకోవడం వల్ల శాఖకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. అందువల్ల ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకోసారి పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తాం. ఈ ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తిచేసే దిశలో పనిచేయాలి. ఆరేండ్లలోపు చిన్నారులంతా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా చూడాలి. ఈ ఏడాది అంగన్‌వాడీల్లో హాజరు శాతం పెరగాలి. పిల్లల హాజరును మరో 30 శాతం పెంచేలా పెట్టు-కున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. తద్వారా చిన్నారుల్లో పోషకార లోపాన్ని నివారించవచ్చు. పిల్లల దత్తత పక్రియను వేగవంతం చేయాలి. దత్తత ఇచ్చేలోపు, పిల్లల సంరక్షణ బాధ్యతను స్వీకరించేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ఆ చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూసుకునే వారికి ఆర్థిక చేయూతనిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దివ్యాంగులకు అత్యవసరమైన సర్జరీలను ప్రభుత్వమే చేయిస్తుంది. అనుగుణంగా దివ్యాంగులను గుర్తించి అధికారులు సర్జరీ ఏర్పాట్లు- చేయాలి. రాజీవ్ యువ వికాస పథకంలో దివ్యాంగులకు 5 శాతం కేటాయిస్తున్నాం. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి. కుటు-ంబంలో దివ్యాంగులుంటే వారి పేరు మీదే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే అంశం పరిశీలనలో ఉంది. అంగన్‌వాడీలకు సరఫరా అయ్యే ఆహార నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు,

మరింత రుచి కరంగా మార్చేందుకు ఎన్ఐఎన్, యూనిసెఫ్ వంటి సంస్థలు, నిపుణులతో కమిటీ- వేశాం. వారి నివేదిక ఆధారంగా అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు, చేర్పులు చేస్తాం. 14 నుంచి 18 ఏండ్లలోపు కిషోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పల్లిపట్టీ-, చిరుధాన్యాల పట్టీ-లు అందిస్తాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తాం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 23 మొబైల్ అంగన్‌వాడీ వాహనాలను ఏర్పాటు- చేసి అర్హులందరికీ గుడ్లు, ఆహారం చేస్తున్నాం. టేక్ హోమ్ రేషన్ ఇవ్వడమే కాకుండా.. ఆ ఇండ్లను అంగన్‌వాడీ సిబ్బంది సందర్శించి సరఫరా చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నారా లేదా పరిశీలించి అవగాహన పెంచాలి. కిశోర బాలికలతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు- చేస్తున్నాం. వారికి కూడా పౌష్టికాహారంపై అవగాహన పెంచాలి. మహిళల్లో ఎనిమియాను ఐదు శాతం తగ్గించేల చర్యలు చేపట్టాలి. ప్రతి మండలంలో కనీసం 3 అంగన్‌వాడీ భవనాలను నిర్మించే పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు.




# పన్నుల విధానంతో ధరల స్వారీ !

దేశంలో ఆహార ధరల పెరుగుదల అంతకంతకూ ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వంటనూనెల ధరలు మరింత ప్రియంగా మారాయి. ఆహారధాన్యాలు ఇబ్బడిముబ్బడిగా పండుతున్నా ప్రజలకు మాత్రం చౌకగా దక్కడం లేదు. పేదవారి పట్ల పార్టీలు వేరైనా పాలకులంతా మొసలి కన్నీరు కారుస్తోంది. కాకమ్మ కబుర్లు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాయి. అధికారం కోసం నానాగా గడ్డీ కరుస్తున్నాయి. దేశంలో అన్ని వస్తువుల,సేవల ధరలూ పెరిగిపోతూ వుంటే, దాని ప్రభావాన్ని తట్టుకుని భరించే స్థితిలో సామాన్య ప్రజలు లేరు. ప్రభుత్వాలు తాము పెంచుతున్న ధరలు కావచ్చు..జివిస్టీ కావచ్చు..గ్యాస్ కావచ్చు సామాన్యులకు భారం పడదన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి ఏ వస్తువు అయినా ధరలు వెచ్చించి సామా న్యులు కొనాల్సిందే. ఏకీకృత పన్ను విధానం పేరుతో తీసుకుని వచ్చిన జివిస్టీ ఇప్పుడు సామాన్యులకు గుదిబండగా మారింది. పాన్, ఆధార్ లింక్ కూడా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారనుంది. దీనికితోడు కనీసం వేయి రూపాయల ఛార్జీ వడ్డిస్తున్నారు. దీనికితోడు తాజాగా యూపిఐ చెల్లింపులపై ట్యాక్స్ విధించే ఆలోచన దుర్మార్గం కాక మరోటి కాదు. అప్పుడెప్పుడో జుట్టు పన్ను కూడా విధించారు. ఇప్పనుడు అదే తరహాలో పన్నులేని పని, వస్తువు, సేవలు లేకుండా పోయాయి. పన్నుల రూపంల ప్రజలు ఇల్లు గుల్ల చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఇప్పుడు ధరలు సవారీ చేస్తున్నాయి. బంగారం, వెండి ధరలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి. ఇవి ప్రభుత్వ అజమాయిషీ లేని జాబితాలో చేరాయి. వారి ఆదాయాలు పెరగకుండా ధరల పెరుగుదల ను భరించే స్థితిలో ప్రజలు ఉన్నారా లేరా..అన్నది కూడా పాలకులు ఆలోచన చేయడం లేదు. శ్రామిక వర్గ ఆదాయాలు పెరిగే ధరలకు అనుగుణంగా పెరగగకుంటే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. శ్రామిక ప్రజల ఆదాయాలు పెరగవని తెలుసు. పెరగడం లేదని కూడా తెలుసు. భారమంతా శ్రామిక వర్గమే అంతిమంగా భరించాల్సి వస్తుందని కూడా పాలకులు తెలుసు. తెలిసి కూడా పెట్రో,గ్యాస్, జివిస్టీ ధరల పెరుగుదలకు అడ్డూఅదుపు లేకుండా చేస్తున్నారు. ఇక సామాన్యుల ఇంటికలను ఛిద్రం చేసేసారు. సామాన్యులు సొంతంగా ఇల్లు కల్లుకునే పరిస్థితి లేదు. మరోపక్క అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ, దేశీయంగా పెట్రో ధరలను పెంచి తీరాలన్న సూత్రం ఏదీ లేదు. కానీ అలా పెంచడం వల్ల ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. పెట్రోల్ అన్నది ఇప్పుడు కేంద్రానికి ఆదాయవనరుగా మారింది. పెట్రో ధరల పెంపు అనేది ప్రభుత్వం అనుసరించే ద్రవ్య వ్యూహం బట్టి ఉంటుంది. ఈ ద్రవ్య వ్యూహాన్ని ప్రభుత్వం ఎప్పటి కప్పుడు మార్చుకునే వీలున్నా అందుకు కేంద్రం సిద్దంగా లేదు. పెట్రో ధరలను తమకు ఇష్టం లేకున్నా పెంచవలసి వస్తోందని వాపోవడం దొంగనాటకం కాక మరోటికాదు. పెట్రో ఉత్పత్తుల ధరలో దాదాపు సగం భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులకే పోతుంది. ఈ పన్నులకి, అంతర్జాతీయ చమురు ధరలకి సంబంధం లేదు. అయినా ఆ పన్నులను పెంచుకుంటూ దోచుకుంటున్నారు. రాజకీయ నాయకుల జీతభత్యాలపై మాట్లాడడం లేదు. అనవసర ఖర్చులపై మాట్లాడడం లేదు. తన వంతు అదనంగా ప్రజల మీద కేంద్రంలోని మోడీ ప్రబుత్వం భారాన్ని మోపుతూనే పోతోంది. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కొంత వరకూ అర్థం చేసుకోవచ్చు. వాటి పరిధిలో పరిమితమైన ఆదాయ వనరులే ఉన్నాయి. ముఖ్యంగా జి.ఎస్.టి విధానం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలు బాగా తగ్గిపోయాయి. పెట్రో ఉత్పత్తులు జిఎస్‌టి పరిధి లోకి రావు. అందుకే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు పెట్రో ఉత్పత్తుల మీద పన్నులు వసూలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్ష పన్నులు విధించే అధికారం లేనందువలన వాటికి వేరే దారి లేదు. కాని కేంద్ర ప్రభుత్వం వేరు. వేర్వేరు మార్గాల్లో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాని కావాలనే అది ఆ మార్గాలను ఉపయోగించడంలేదు. సంపన్నులమీద ప్రత్యక్ష పన్నులు విధించవచ్చు. ఆ సంపన్నుల పట్ల పక్షపాత వైఖరితో ప్రభుత్వం ఉంది కాబట్టి ఆ ప్రత్యామ్నాయాన్ని అది ఆలోచించడం లేదు. సంపన్న వర్గాలే పెట్రో ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగిస్తాయి గనుక పెట్రో ఉత్పత్తుల మీద ధరలు పెరిగితే వారిమీదే భారం ఎక్కువగా పడుతుందని ఎవరైనా భావిస్తే అది చాలా పొరపాటు. పెట్రో ఉత్పత్తులలో సామాన్య ప్రజలు నేరుగానే వినియోగిస్తారు. ఇందుకు ఉదాహరణ వంట గ్యాస్. ఇక పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే రవాణా చార్జీలు అనివార్యంగా పెరుగుతుంటాయి. దానితోబాటు వినిమయ వస్తువుల ధరలన్నీ పెరుగు తాయి. వాటిలో ఆహార ధాన్యాలతో సహా చాలా వస్తువులను ప్రజలే ఎక్కువగా వినియోగిస్తారు. ఇక సంపన్నులు పెట్రో ఉత్పత్తులను వినియోగించి ఉత్పత్తి చేసే వివిధ రకాల సరుకుల రేట్లను పెంచి అమ్ముతారు. ఆ విధంగా కూడా అంతిమంగా వినియోగదారుల పైనే భారం అంతా పడుతుంది. పెట్రో ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలని సామాన్య ప్రజలు మాత్రమే కోరుకుంటారు. ఎందుకంటే వారే నేరుగా బాధ్యలు కనుక. వినిమయం తగ్గితే మార్కెట్‌లో మాంద్యం మరింత పెరుగుతుంది. అది మరింత ఎక్కువ గా నిరుద్యోగానికి దారి తీస్తుంది. ఆ విధంగా ఒక వైపు ద్రవ్యోల్బణం, మరోవైపు మాంద్యం ఆర్థికంగా దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల పంపిణీని నియంత్రించి రేషనింగ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా కొంత కంట్రోల్ చేయవచ్చు. నిజాయితీ ఉంటే ప్రత్యామ్నాయ ద్రవ్య విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. అదికూడా ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి. అప్పుడే ప్రజలపై భారం పడదు. నిజానికి ప్రజల నుంచి డబ్బులు గుంజడమెలా అన్నది కేంద్రం చేస్తున్న ఆలోచన.. జివిస్టీతో ప్రజలు అల్లాడుతున్నా..పన్నులు కట్టలేక చస్తున్నా..పెట్రోల్ ధరలతో దాడులు చేస్తున్నా.. పట్టించు కోని ప్రధాని మోడీ రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని గతంలో చేసిన సూచనలు ప్రజలంతా గమనిస్తున్నారు. మోడీ వచ్చాక వివిధ రూపాల్లో జివిస్టీ వసూళ్లు లక్షల కోట్లలో పెంచుకుంటున్నారు. కానీ ప్రజలపై పడుతున్న భారాలపై మాట్లాడడం లేదు. నిజానికి మోడీ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఏ అంశం పైనా చర్చించడం లేదు. ప్రజలను విస్మరించి చేస్తున్న పాలన కారణంగా ప్రజలు నానా యాతన పడుతున్నారు. ప్రజలు ఈ అంశాలపై చర్చించాలి. పాలకుల నిజ స్వరూపాన్ని నిగ్గదీయాలి. అప్పుడే పాలకులు దారికొస్తారు.

# పెట్రోల్‌పై ఎక్సైజ్, వ్యాట్ ధరలు

## వాటిని తగ్గిస్తే కొంతమేరకుమేలు

## అప్పడే సామాన్యులకు ఊరట



**న్యూఢిల్లీ,ఏప్రిల్28 :** దేశంలో పెరుగుతున్న దరల కారణంగా పెట్రో ధరలను కంట్రోల్ చేస్తే..ఇతరత్రా రవణా ఛార్జీలు తగ్గుతాయి. ఆ మేరకు సరుకులపైనా ధరలు తగ్గుతాయి. ఈ తరహా ఆలోచన చేయడం లేదు. గత ఐదారేళ్లుగా పెట్రో ధరలపై ప్రధాని అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. నిజానికి చమురు కంపెనీలు గనుక ఈ విధంగా ధరలను పెంచిన్నట్లైతే, అది అక్కడితో ఆగిపోదు. మొత్తం ఆర్థిక వ్యవస్థలో అనేక వస్తువుల ధరలు దాని ఫలితంగా పెరుగుతాయి. కాంగ్రెస్ హయాంలో పెట్రో ధరలపై విరుచుకు పడ్డ మోడీ ఇప్పుడా విషయం మరచిపోయినట్లు ఉన్నారు. ధరల పెరుగుదాల, జివిస్టీపైనా గుజరాత్ సిఎంగా విమర్శలు గుప్పించిన విషయం ప్రజలు ఇంకా మరచి పోలేదు. నిజానికి కేంద్రంపెట్రోల్‌పై ముందుగా ఎక్సైజ్ డ్యూటీ తగ్గించివుంటే బాగుండేది. ఆ తర్వాత వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలకు చెప్పివుంటే మోడీ నిజాయితీగా ఉన్నాడని అనుకునే వారం. మోడీ అధికారంలోకి వచ్చాక లీటర్ పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.18 కిపైగా పెంచారని కాంగ్రెస్ నేతలు పదేపదే చెబుతూనే వచ్చారు. యూపీఏ హయాంలో లీటర్ పెట్రోల్‌పై రూ.9.84 ఎక్సైజ్ డ్యూటీ ఉండగా.. మోడీ దాన్ని రూ.27.90కు, లీటర్ డీజిల్‌పై రూ.3.56గా ఉన్న సుంకాన్ని రూ.21.80కు పెంచారు. వ్యాట్ తగ్గించమని రాష్ట్రాలను కోరే ముందు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించి చిత్తశుద్ధి చాటుకుంటే బాగుండేది. ఇదిలా ఉంటే సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్ రూపంలో లక్షల కోట్లు ఆదాయం వస్తున్న విషయాన్ని ప్రధాని ప్రజలకు చెప్పడం లేదు. ఎక్సైజ్ సుంకం ద్వారా కేంద్రానికి రూ.26 లక్షల కోట్ల ఆదాయం వచ్చిన విషయాన్ని ప్రధాని ఎక్కడా ప్రస్తావించడంలేదు. జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాల వాటాను సకాలంలో చెల్లించడం లేదు. కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని..ఆ తర్వాత రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలి. అప్పుడే పెట్రో ధరలు తగ్గి రవాణా ఛార్జీలు తగ్గుతాయి. దీంతో సరకు రావాణా భారం కూడా తగ్గుతుంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని, అక్కడి ప్రభుత్వాలు విలువ ఆధారిత పన్ను వ్యాట్ తగ్గించకపోవడమే ఇందుకు కారణమని బిజెపి నేతలు నీతులు వల్లిస్తున్నారు. ఓ రకంగా పెట్రో ధరలపై రాష్ట్రాలను అప్రతిష్టపాలు చేయాలన్న ఆలోచన తప్ప నిర్మాణాత్మక ఆలోచన మాత్రం చేయడం లేదు. సామాన్య ప్రజలకు ఊరట కలిగించడానికి, దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ,వ్యాట్ తగ్గించాల్సిందే. అప్పుడు ప్రభుత్వం కూడా తన వ్యయాన్ని ఆ మేరకు పెంచవలసి వుంటుంది. ఆ విధంగా అదనపు వ్యయం చేయాలంటే అందుకోసం ప్రభుత్వం తన ఆదాయాన్నీ పెంచుకోవాలి, అందుకు ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల మీద తనకు వచ్చే పన్ను ఆదాయాన్ని పెంచు కోవాలి. ప్రభుత్వం మాదిరిగానే పెట్రో ఉత్పత్తులను వినియోగించే ప్రతీ సంస్థా ఆర్‌టిసి, ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలువంటివి కూడా తమ సేవల రేట్లు పెంచవలసి వుంటుంది. ఇదంతా కలిసి ద్రవ్యోల్బణాన్ని పెంచుతాయి. ఇంతటి తోనే ఇది ఆగదని, రాబోయే రోజుల్లో ఇదే విధమైన వడ్డింపులు మరిన్ని రానున్నా యని నిపుణులు హెచ్చరి స్తూనే ఉన్నారు. అటు కంపెనీలూ చమురు పెరుగుదల భారాన్ని భరించడానికి సిద్ధంగా లేవు. ఇటు ప్రభుత్వమూ పెరిగే ధరల ద్వారా తనకు లభించే అదనపు ఆదాయాన్ని వదులు కోడానికి సిద్ధంగా లేదు. భారమంతా వినియోగదారులపైనే పడేయడం ద్వారాచేతులు దులుపుకోవాలన్న ధోరణిలో పాలకులు ఉన్నారు.

# సిఎం రేవంత్ భయానికే అసెంబ్లీకి కెసిఆర్ డుమ్మా

## కాంగ్రెస్‌ను పొగిడి..ఇప్పడు విమర్శలా

## మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి,ఏప్రిల్28 :** గాంధీ కుటుంబంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి తిప్పికొట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి భయానికే కేసీఆర్ అసెంబ్లీకి పోవడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. కేసీఆర్‌ను కడిగేస్తాడు అని భయం పట్టుకుందన్నారు. అది తప్పించు కోవడానికి అసెంబ్లీకి పోవడం లేదన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అంటే నాకు గౌరవం. పరిపూర్ణత చెందిన నాయకుడి అని నేను భావిస్తా. కేసీఆర్ పదేళ్లు సీఎంగా పని చేశారు... చాలా అనుభవజ్ఞులు అని జగ్గారెడ్డి అన్నారు. కానీ.. రేవంత్, కేసీఆర్ సభలో ఎదురు పడండి తెలంగాణ శాసనసభ ఎట్లా ఉంటాదొ చూద్దాని సవాల్ విసిరారు. నిన్న రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. గాంధీ కుటు-ంబం కోసం నెలలు నెలలు వెయిట్ చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చే వరకు గాంధీ కుటు-ంబం హీరో అని కొనియాడారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత డబ్లికేట్ గాంధీలు అయ్యారా? అని ప్రశ్నించారు. ప్రజల పట్ల కాంగ్రెస్ హీరో అని.. ప్రతిపక్షానికి విలన్ అన్నారు. బీఆర్ఎస్ ఉనికి కాపాడుకునే పనిలో సభలో జరిగిందన్నారు.. కేసీఆర్ పదేళ్లు సీఎంగా పని చేశారు... చాలా అనుభవజ్ఞులని జగ్గారెడ్డి అన్నారు. ఇప్పుడు గతాన్ని మర్చిపోయి మాట్లాడారని.. డుబ్లికెట్ గాంధీలు అనడం ఆశ్చర్యం అనిపించిందని జగ్గారెడ్డి చెప్పారు. కేసీఆర్ తెలంగాణ నినాదం నుంచి వెనక్కి తగ్గాలని అనుకున్న సమయంలో ఆయన్ని లేపింది కాంగ్రెస్ నేతలే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర విభజన జరగాలి అని మా పార్టీ నేతలే వెనక నిలబడి నడిపించారన్నారు. కాంగ్రెస్ నాయకత్వం వెనకాల లేకుంటే కేసీఆర్ దీక్ష జరిగేది కాదు.. ఇది వాస్తవం విమర్శ కోసం చెప్పడం లేదు. రాహుల్ గాంధీ పై కేసీఆర్ మాట జారాడు. మీ మాట పై మీకే విలువ లేదా..? సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు అని చెప్పింది నువ్వే కదా..? రాహుల్ గాంధీ తెలంగాణ ఇచ్చేయండి అని చెప్పిన తర్వాతే ... పక్రియ మొదలైంది. అప్పుడేమో.. రాహుల్..సోనియా గాంధీ దేవుళ్ళు అన్నావు. ఇప్పుడు కేసీఆర్ కడుపు నిండి ఉన్నది కాబట్టి దయ్యాలు అయ్యారా ఇవాళ. కేసీఆర్ అనవసరంగా మాట తూలుతున్నారు. నీ పార్టీకి నువ్వు ఎట్లా ప్రచారం చేశావో.. మా పార్టీకి రాహుల్ గాంధీ ప్రచారం చేశారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలి. బేషరతుగా క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ అంటే నాకు గౌరవం. పరిపూర్ణత చెందిన నాయకుడి అని నేను భావిస్తా. కానీ ఈ వయసులో ఇంత దిగజారి మాట్లాడుడు అవసరమా..? ఎథిక్స్ తో రాజకీయాల్లో ఉన్న కుటుంబం కేవలం రాహుల్ గాంధీ కుటుంబమే. బ్రిటిష్ పాలన లో కూడా లక్షల కోట్లు- ఆస్తులు ధారాదత్తం చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం. బీఆర్ఎస్ ఢిల్లీకి సంచులు మోయలేదా..? ఢిల్లీ.. ఒరిస్సా.. పంజాబ్.. కర్ణాటక.. తమిళనాడు.. డబ్బులు పంపింది నువ్వు కాదా..? ఆరేడు రాష్ట్రాలకు సంచులు పంపింది కేసీఆర్ కాదా..?అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

# లాభాల్లోకి వచ్చిన దేశీయ స్టాక్ మార్కెట్లు

**న్యూఢిల్లీ,ఏప్రిల్28 :** దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. గత సెషన్‌లో సూచీలు పహల్గాంలో ఉగ్రవాదుల దాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తల కారణంగా మార్కెట్లు- పతనమయ్యాయి. అయితే, వారంలో తొలిరోజైన సోమవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. విదేశీ పెట్టు-బడులు కొనసాగడం.. బ్లూ చిప్ స్టాక్స్ రాణించడంతో మార్కెట్లు- లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ సెన్సెక్స్ 79,343.63 పాయింట్ల లాభాల్లో మొదలైంది. ఏ దశలోనూ మళ్లీ వెనక్కి తగ్గకుండా వరుస సెషన్లలో లాభాల్లో ట్రేడయ్యింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 80,321.88 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 1,005.84 పాయింట్ల లాభంతో 80,218.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 272.90 పాయింట్లు- పెరిగి.. 24,312.25 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,877 షేర్లు లాభపడ్డాయి. మరో 1,961 షేర్లు పతనయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, సన్ ఫార్మా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ అత్యధికంగా లాభపడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ -టె-క్నాలజీస్, ఎటర్నల్, అల్ట్రా-టె-క్ సిమెంట్, హెచ్‌యూఎల్ నష్టపోయాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.3 శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగింది. ఐటీ- మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, రియాల్టీ, ఆయిల్, గ్యాస్, ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ ఒకటి నుంచి 3శాతం పెరిగాయి.

# అదృష్టం బజారు వస్తువు కాదు!

## (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,ఏప్రిల్ 28 :** ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్ళాలి. ముందుకు పయనించాలి. అభ్యుదయం వైపు సాగిపోవాలి. ప్రగతిశీలమైన ఆలోచనలు చేయాలి. ధీర చిత్తులై విజయపథాన పురోగమించాలి' అని అధర్వవేదం మనకు దిశానిర్దేశర చేస్తోంది. దిగులుపడుతూ కూర్చుంటే లాభంలేదు. ఎవరిని వారు నిందించుకుని ఉపయోగం లేదు. అదృష్ట భాగ్యమనేది విపణిలో లభించే వస్తువు కాదు. మనకున్న వనరులతో, మన శక్తియుక్తుల్ని వినియోగించి దక్కించుకునేవారే జీవితంలో విజేతలవుతారు. ఏ జన్మలో ఏ పాపం చేశానో, ఇప్పుడిలా అనుభవిస్తున్నాను- అని భావిస్తూ నిష్క్రియాపర్వతని అవలంబిస్తే ఫలితం శూన్యం. ఏ పని చేపట్టినా, ముందుగా తార్కిక విశ్లేషణ అవసరం. గతం, వర్తమానం, భవిష్యత్తు అంశాల ప్రాతిపదికన జీవన వ్యవహారాల్ని తీర్చిదిద్దుకోవాలి. గతానుభవాలు నేపథ్యంగా వర్తమాన వ్యవహార శైలిని మలచుకోవాలి. అప్పుడు భవిష్యత్తు ఆశామయంగా, ఆనంద యుతంగా భాసిల్లుతుంది. ఈ క్రమానుగత ప్రణాళికనే 'విజయ దర్శనం'గా శ్రీరాముడితో వసిష్ఠుడు పేర్కొన్నాడు.

# భూభారతితో ధరణి సమస్యలకు చెక్

## నిజాంసాగర్ సదస్సులో జుక్కల్ ఎమ్మెల్యే

**నిజాంసాగర్,ఏప్రిల్ 28 :** రైతుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తెలిపారు. నిజాంసాగర్ మండల కేంద్రంలో సోమవారం జరిగిన భూభారతి అవగాహన సదస్సుకు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఎడ్ల బండిపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ధరణి కంటే భూభారతి రైతులకు ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తుందని చెప్పారు. ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, పిట్లం మార్కెట్ కమిటీ- ఛైర్మన్ మనోజ్ కుమార్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# వారెవ్వా వైభవ్..

## ఐపీఎల్‌లో 14 ఏండ్ల బాలుడి విధ్వంసక శతకం

35 బంతుల్లోనే సెంచరీతో సరికొత్త చరిత్ర

లీగ్ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీ రికార్డు

ఐదు ఓటముల తర్వాత రాజస్థాన్‌కు తొలి గెలుపు





జైపూర్ : బడి ఈడు కూడా దాటని పాలబుగ్గల పసివాడు వైభవ్ సూర్యవంశీ (38 బంతుల్లో 101, 7 ఫోర్లు, 11 సిక్సర్లు) ఐపీఎల్-18లో పాత రికార్డుల దుమ్ముదులిపి సరికొత్త చరిత్ర సృష్టించాడు. 14 ఏండ్లకే ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన ఈ బీహార్ చిచ్చరపిడుగు.. జైపూర్‌లో సృష్టించిన పరుగుల సునామీకి 2025 సీజన్‌లో వరుస ఓటముల తర్వాత రాజస్థాన్ రాయల్స్ గెలుపు బాట పట్టింది. వైభవ్ విధ్వంసక శతకానికి తోడు యశస్వి జైస్వాల్ (40 బంతుల్లో 70 నాటౌట్, 9 ఫోర్లు, 2 సిక్సర్లు) అజేయ అర్ధశతకంతో రెచ్చిపోగా.. గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన 210 పరుగుల లక్ష్యాన్ని రాజస్థాన్ 15.5 ఓవర్లలోనే రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్.. నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 209 రన్స్ చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (50 బంతుల్లో 84, 5 ఫోర్లు, 4 సిక్సర్లు), జోస్ బట్లర్ (26 బంతుల్లో 50 నాటౌట్, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) రాణించారు. వైభవ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**చిచ్చరపిడుగు వైభవ్**

కండ్లెదుట భారీ లక్ష్యం. రాజస్థాన్ గత ఐదు మ్యాచ్‌ల ప్రదర్శనతో పాటు గుజరాత్ బౌలర్ల జోరు చూస్తే రాయల్స్‌కు 'ఈ మ్యాచ్ కూడా గోవిందా!' అనుకున్నారంతా. కానీ ఇటీవలే 18 ఏండ్లు నిండిన ఐపీఎల్ కంటే తక్కువ వయసున్న వైభవ్.. జైపూర్‌లో టైటాన్స్ బౌలర్లపై పిడుగులా విరుచుకుపడ్డాడు. సిరాజ్, ఇషాంత్ శర్మ, వాషింగ్టన్, రషీద్ ఖాన్ వంటి బౌలర్లను క్లబ్‌స్థాయి బౌలర్లుగా మార్చేసి జైపూర్‌లో పరుగుల సునామీని సృష్టించాడు. మ్యాచ్‌లో వైభవ్ 101 పరుగులు చేస్తే అందులో సిక్సర్లు, బౌండరీల రూపంలోనే ఏకంగా 94 పరుగులు వచ్చాయంటే బంతిని అతడు ఎంత కసిగా బాదాడో అర్థం చేసుకోవచ్చు. సిరాజ్ తొలి ఓవర్లో తాను ఎదుర్కున్న రెండో బంతిని లాంగాన్ మీదుగా సిక్సర్‌గా మలిచిన వైభవ్.. ఇషాంత్ శర్మ వేసిన 4వ ఓవర్లో 6, 6, 4, 6, 4తో ఏకంగా 28 పరుగులు పిండుకున్నాడు. వాషింగ్టన్ ఐదో ఓవర్లో రెండు భారీ సిక్స్‌లు, ఓ బౌ ండరీతో 17 బంతుల్లోనే ఐపీఎల్‌లో అతడు తొలి అర్ధ శతకాన్ని నమోదు చేశాడు. వైభవ్, జైస్వాల్ జోరుతో పవర్ ప్లేలోనే రాయల్స్ 87/0గా నిలిచింది. ఐపీఎల్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న అఫ్ఘాన్ బౌలర్ కరీమ్ జన్నత్ ఓవర్లో అయితే బాదుడును వైభవ్ మ-రోస్థాయికి తీసుకెళ్లాడు. ఆ ఓవర్లో 6, 4, 6, 4, 4, 6తో ఏకంగా 30 రన్స్ రాబట్టి 90లలోకి వచ్చాడు. రషీద్ 11వ ఓవర్లో రెండో బంతిని డీప్ మిడ్ వికెట్ మీదుగా భారీ సిక్సర్‌తో 35 బంతుల్లోనే అతడి తొలి శతకం పూర్తయింది. సెంచరీ తర్వాత వైభవ్.. ప్రసిద్ధ్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయినా జైస్వాల్.. సారథి రియాన్ పరాగ్ (32ని) గెలుపు లాంఛనాన్ని పూర్తిచేశారు. ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్‌ఖాన్ ఒక్కో వికెట్ తీశారు.

**టాప్-3 రాణించినా..**

ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న గుజరాత్ టాపార్డర్ బ్యాటర్లు రాజస్థాన్‌తోనూ రాణించారు. ఓపెనింగ్ ద్వయం సుదర్శన్ (39), గిల్ తొలి వికెట్‌కు 10 ఓవర్లలోనే 93 పరుగులు జోడించి టైటాన్స్‌కు శుభారంభం అందించారు. పవర్ ప్లేలో ఈ ఇద్దరూ ఓవర్‌కు రెండు బౌండరీలకు తగ్గకుండా ఆడటంతో 6 ఓవర్లకు గుజరాత్ వికెట్ నష్టపోకుండా 53 పరుగులు చేసింది. భారీ మెరుపులేమీ లేకపోయినా ఈ జోడీ నిలకడగా రన్స్ రాబట్టింది. హసరంగ పదో ఓవర్లో స్వీప్ షాట్‌తో 29 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. రెండో స్పెల్‌లో బంతినందుకున్న తీక్షణ 11వ ఓవర్లో రెండో బంతికి సుదర్శన్.. పరాగ్ చేతికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. బట్లర్ రాకతో గుజరాత్ ఇన్నింగ్స్‌కు ఊపొచ్చింది. ఫిఫ్టీ తర్వాత గిల్.. యుధ్వీర్ 14వ ఓవర్లో రెండు సిక్సర్లు దంచగా హసరంగ ఓవర్లో బట్లర్ 6, 6, 4, 6 బాది 24 పరుగులు పిండుకున్నాడు. శతకం వైపునకు సాగుతున్న గిల్‌ను తీక్షణ 17వ ఓవర్లో పెవిలియన్‌కు పంపాడు. గిల్ నిష్క్రమించినా ఆఖర్లో బట్లర్ దూకుడుతో ఆ జట్టు భారీ స్కోరు సాధించింది.

1 టీ20లలో అత్యంత పిన్న వయసులో శతకం చేసినవారిలో వైభవ్ (14 ఏండ్ల 32 రోజులు)దే తొలిస్థానం. మహారాష్ట్రకు చెందిన విజయ్ జోల్ (18 ఏండ్ల 118 రోజులకు) రికార్డును వైభవ్ బ్రేక్ చేశాడు.

2 ఐపీఎల్‌లో వైభవ్‌ది రెండో అత్యంత వేగవంతమైన శతకం. క్రిస్ గేల్ (30 బంతుల్లో) అగ్రస్థానంలో ఉన్నాడు. భారత్ తరఫున ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ వైభవ్‌దే.

**సంక్షిప్త స్కోర్లు**

గుజరాత్: 20 ఓవర్లలో 209/4 (గిల్ 84, బట్లర్ 50 నాటౌట్, తీక్షణ 2/35, సందీప్ 1/33)

రాజస్థాన్: 15.5 ఓవర్లలో 212/2 (వైభవ్ 101, జైస్వాల్ 70ని, రషీద్ 1/24, ప్రసిద్ధ్ 1/47)

# కేఎల్ రాహుల్‌తో ఆడుకున్న కోహ్లీ.. వైరల్ అవుతున్న వీడియో..

క్రికెట్‌లో క్లోజ్ ఫ్రెండ్స్ కూడా శత్రువులుగా మారిపోతారు. గ్రౌండ్ దాటితే అంతా ఫ్రెండ్లీగానే ఉన్నా.. వేర్వేరు జట్ల తరఫున ఆడుతున్నప్పుడు మాత్రం ఫ్రెండ్స్ కూడా ఎనిమీస్ అయిపోతారు. టీమిండియాకు ఆడుతూ మంచి ఫ్రెండ్స్‌గా మారిన స్టార్లు విరాట్ కోహ్లీ-కేఎల్ రాహుల్ మధ్య కూడా ఇలాంటి రైవల్రీనే నడుస్తోంది. ఐపీఎల్‌లో వీళ్లిద్దరి మధ్య కనిపించని శత్రుత్వం కొనసాగుతోంది. నిన్న ఢిల్లీ క్యాపిటల్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌లోనూ ఇదే కంటిన్యూ అయింది. ఇద్దరూ ఆల్మోస్ట్ గొడవ పడటం, టీజ్ చేయడం వరకూ వెళ్లింది. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది.



**గిరి గీసి మరీ..**

డీసీ-ఆర్సీబీ మ్యాచ్ ముగిశాక రాహుల్ దగ్గరకు వెళ్లి టీజ్ చేశాడు కోహ్లీ. కాంతార మూవీ మాదిరిగా ఇలా సెలబ్రేట్ చేసుకున్నావ్ కదా అంటూ చేతితో చూపిస్తూ అతడ్ని ఏడిపించాడు కింగ్. దీంతో పక్కనే ఉన్న కరుణ్ నాయర్ నవ్వుల్లో మునిగిపోయాడు. రాహుల్ కూడా దాన్ని సరదాగా తీసుకోవడంతో అతడ్ని హగ్ చేసుకున్నాడు కోహ్లీ. లాస్ట్ టైమ్ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో డీసీ వర్సెస్ ఆర్సీబీ మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్‌లో 93 పరుగులతో సత్తా చాటిన రాహుల్.. ఇది తన అడ్డా, హోమ్ గ్రౌండ్ అంటూ కాంతార చిత్రంలో రిషబ్ శెట్టి మాదిరిగా గిరి గీసి సెలబ్రేట్ చేసుకున్నాడు.

**మనసులో పెట్టుకొనే..**

కాంతార సెలబ్రేషన్ మనసులో పెట్టుకున్న కోహ్లీ నిన్నటి మ్యాచ్‌లో డీసీ ఓడటం, రాహుల్ బ్యాట్‌తో అనుకున్నంత సక్సెస్ కాకపోవడంతో అతడ్ని టీజ్ చేశాడు. సెలబ్రేట్ చేశావుగా.. ఏమైంది అంటూ ఆటాడుకున్నాడు. కాగా, నిన్నటి మ్యాచ్‌లో కోహ్లీ-రాహుల్ మధ్య తీవ్ర వాదన కూడా జరిగినట్లు తెలుస్తోంది. విరాట్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో కేఎల్ కీపింగ్ చేస్తుండగా ఇది జరిగింది. డీసీ ఫీల్డ్ సెట్ చేయడానికి ఎక్కువ టైమ్ తీసుకోవడంతో కోహ్లీ అసంతృప్తిగా ఉన్నాడని.. దీని మీదే కేఎల్‌కు కంప్లయింట్ చేశాడని, అందుకే వాగ్వాదం జరిగిందని సమాచారం.



## ఐపీఎల్‌లో మ్యాచ్‌ల పెంపు?

### 2028 సీజన్‌లో 94 మ్యాచ్‌లకు ప్లాన్

ఢిల్లీ : భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి కాసుల వర్షం కురిపిస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో మ్యాచ్‌ల సంఖ్యను మరింత పెంచేందుకు బోర్డు సన్నాహకాలు మొదలు పెట్టింది. 2022 సీజన్ నుంచి 10 జట్లతో 74 మ్యాచ్‌లను నిర్వహిస్తుండగా.. 2028 నాటికి మ్యాచ్‌ల సంఖ్యను 94కు పెంచాలని యోచిస్తున్నట్టు ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ తెలిపారు. ప్రస్తుతమున్న మీడియా హక్కుల కాలపరిమితి (2027) ముగిసిన వెంటనే దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశముందని ఆయన చెప్పాడు.

## ఏషియన్ బేస్‌బాల్ టోర్నీకి భారత్

బ్యాంకాక్ : ఏషియన్ బేస్‌బాల్ టోర్నీకి భారత మహిళల జట్టు అర్హత సాధించింది. క్వాలిఫయింగ్ టోర్నీలో భాగంగా సోమవారం జరిగిన సూపర్ రౌండ్ స్టేజ్‌లో భారత్ 6-5 తేడాతో థాయ్‌లాండ్‌పై గెలిచి పసిడి పోరుకు దూసుకెళ్లింది. మంగళవారం జరిగే తుది పోరులో ఇండోనేషియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. థాయ్‌లాండ్, పాకిస్థాన్ కాంస్య పోరులో తలపడనున్నాయి. ఈ టోర్నీ ఫైనల్లో నిలిచిన రెండు జట్లు నేరుగా ఏషియన్ చాంపియన్‌షిప్‌నకు అర్హత సాధిస్తాయి.





## మాల్దీవుల్లో సన్‌రైజర్స్ రిలాక్సేషన్..

గత సీజన్‌లో అద్భుతంగా రాణించి ఫైనల్‌కు చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఈ ఏడాది మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది వరుస పరాజయాలతో డీలా పడింది. అయితే శుక్రవారం చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించి ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. ఈ ఓటమితో చెన్నై ప్లే ఆఫ్స్ అవకాశాలు గల్లంతవగా, సన్‌రైజర్స్ అవకాశాలు మాత్రం ఇంకా సజీవంగా ఉన్నాయి.

టోర్నీ ఒత్తిడిని పక్కన పెట్టి సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లు సేద తీరేందుకు మాల్దీవులకు వెళ్లారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆడాల్సిన తర్వాతి మ్యాచ్‌కు ముందు దాదాపు వారం రోజుల పాటు విశ్రాంతి దొరికింది. దీంతో సన్‌రైజర్స్ టీమ్ మాల్దీవులకు బయల్దేరింది. అక్కడ రిసార్ట్‌లో ఒక్కొక్కరూ ఒక్కోలా ఎంజాయ్ చేస్తున్నారు. యువ ఆటగాళ్లు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ వాలీబాల్ ఆడుతున్న వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇక, ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలంటే సన్‌రైజర్స్ హైదరాబాద్ లీగ్ దశలో మిగిలిన 5 మ్యాచ్‌ల్లోనూ గెలవాలి. ప్యాట్ కమిన్స్ నేతృత్వంలోని జట్టు లీగ్ దశలో 8 విజయాలు సాధించినట్లయితే 16 పాయింట్లు లభిస్తాయి. దాంతో టాప్-4లో నిలిచి ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశం ఉంది. అయితే అది ఇతర జట్ల విజయాల మీద కూడా ఆధారపడి ఉంటుంది.



# రావిడపూడి-చిరు సినిమాపై భారీ అంచనాలు

## చిరుకు జోడీగా నయనతార అంటూ వార్తలు

మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి నయనతార నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు-నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. కాగా, ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు. టాలీవుడ్ లో వరుస విజయాలు అందుకున్న దర్శకులో అనిల్ రావిపూడి ఒకరు. రీసెంట్ గా 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. . ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి కోసం ఓ స్క్రిప్ట్ రెడీ చేస్తున్నారు. ఇప్పటికే వీరి మధ్య కథా చర్చలు కూడా పూర్తయ్యాయి. వైజాగ్ లో అనిల్ రావిపూడి తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా కథ గురించి మాట్లాడుకుంటే.. ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని, ఈ మూవీ షూటింగ్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అని, ఇంతకు ముందు చిరంజీవి పలు ఇంటర్వ్యూలలో ఇప్పటికే చెప్పేశారు. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి సిస్టర్ రోల్ ఉందని..ఈ పాత్రలో సీనియర్ హీరోయిన్ జ్యోతిక నటించబోతుందని టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో తెలియదు, కానీ ఈ న్యూస్ వైరల్ అవుతుంది. ఇంతకు ముందు చిరు ఇంకా జ్యోతిక 'ఠాగూర్' మూవీలో జంటగా నటించారు. అప్పట్లో ఈ జోడికి మంచి మార్కులు కూడా పడ్డాయి. ఇక ప్రజంట్ జ్యోతిక కూడా  ఫుల్ ఫామ్‌లో ఉంది.. వరుస సినిమాలు అలాగే పలు హిందీ సిరీస్‌లో కూడా నటిస్తోంది.

# పెళ్లెప్పుడు...త్వరలోనే చేసుకుంటా

## నటుడు విశ్వక్‌సేన్ మనసులో మాట



టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. మంచి టాలెంట్ ఉన్న విశ్వక్ సేన్ ఎందుకో సూపర్ హిట్స్ అందుకోలేకపోతున్నాడు. చివరిగా 'లైలా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పొందింది. ఈ సినిమా కోసం విశ్వక్ సేన్ చాలా కష్టపడ్డాడు. ప్రమోషన్స్ కూడా గట్టిగానే చేశాడు. అయిన ఫలితం మారలేదు. ఈ సారి మాత్రం గట్టి హిట్ కొట్టాలనే కసి మీద ఉన్నాడు. లైలా సినిమా ఫెయిల్యూర్ తర్వాత విశ్వక్ సేన్ పెద్దగా కనిపించింది లేదు. తాజాగా నేచురల్ స్టార్ నాని నటించిన 'హిట్ 3' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి హాజరై అదిరిపోయే స్పీచ్ ఇచ్చాడు. హిట్ ఫ్రాంచైజీ ఫస్ట్ పార్ట్‌లో విశ్వక్ సేన్ నటించిన నేపథ్యంలో హిట్ 3 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి ఆహ్వానించారు. ఆయన్ను సుమ సరదాగా ఇంటరాగేషన్ చేశారు. ఆఫీసర్‌నే ఇంటరాగేషన్ చేస్తారా? అంటూ సుమను ప్రశ్నించాడు విశ్వక్.. ఇప్పుడు ఆఫీసర్ అర్జున్ సర్కార్ కదా.. అని సుమ అనడంతో దీనికి 'మా తెలంగాణ బ్రాంచ్‌లో నేనే కదా ఆఫీసర్‌ను' అని విశ్వక్ సరదాగా కామెంట్ చేశారు. 'అర్జున్ సర్కార్, విక్రమ్‌లో లేని క్వాలిటీ ఏంటి అని మీరు అనుకుంటున్నారు.' అన్న ప్రశ్నకు విశ్వక్.. 'ఫిట్టింగ్ ఇది. ఇద్దరిలో ఉండే ప్రశాంతత. కామ్ నెస్ అంటూ సమాధానం ఇచ్చారు. ఈ మధ్యే నా వయ-స్సు 30కి చేరుకుందని , ఇప్పుడు కాస్త స్పీడ్ తగ్గించి కూల్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాను. ఊరికే అటు ఇటు పరిగెడుతూ ఉన్నా.. ఇప్పటి నుంచి అది తగ్గిపోతుందని అని చెప్పారు. నాని, అడివి శేష్ నుంచి కూల్ గా ఉండటం నేర్చుకుంటున్నాను అని చెప్పారు. ఇక మీరు పెళ్ళెప్పుడు చేసుకోవాలనుకుంటున్నారు?' అని సుమ అడగ్గా.. మా అమ్మకు సంబంధాలు చూడమని మొన్ననే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాను. సో.. ఎప్పుడు దొరికితే అప్పుడు చేసుకుంటాను అని విశ్వక్ చెప్పడంతో త్వరలో మనోడు కూడా పప్పు అన్నం పెట్టించబోతున్నాడని ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.



# హీటెక్కించే లుక్స్ లో సామ్..

సౌత్ సినిమా ప్రపంచంలో బ్యూటీఫుల్ హీరోయిన్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపుని అందుకున్న టాప్ హీరోయిన్స్ లిస్టులో సమంత రూత్ ప్రభు ఒకరు. సినిమాల్లో తన నటనతోనే కాదు, వ్యక్తిత్వంతోనూ మిలియన్ల మంది అభిమానులను సంపాదించుకుంది. సమంత కెరీర్‌దిశలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నా, ఆమెకు ఉన్న ఫైట్ స్పిరిట్ వేరే లెవెల్ అని చెప్పవచ్చు. ఇక లేటెస్ట్ గా, ఆమె పుట్టినరోజు సందర్భంగా 'ఫెమినా' మాగజైన్ విడుదల చేసిన మర్చ్ 2024 కవర్ స్టోరీస్ మరింత హైలైట్ అయ్యాయి.


ఈ ఫోటో షూట్‌లో సమంత డిఫరెంట్ స్టైల్ తో ఆకట్టుకుంది. వైట్ లేస్ కాస్ట్యూమ్ నుంచి స్టైలిష్ మోడర్న్ అవతారాల వరకు ఆమె ప్రతీ ఫోటో ఒక కొత్త స్టైల్ లా అనిపిస్తోంది. ప్రత్యేకంగా బ్లాక్ క్రియేటివ్ డిజైన్ గౌన్‌లో సమంత అందాన్ని వర్ణించడానికి మాటలు చాలవు. ఆ డ్రెస్‌లో ఆమె సూపర్ కాన్ఫిడెన్స్‌తో పోజులు ఇవ్వడం చూసి ఫ్యాషన్ లవర్స్ మైమరచిపోయారు.

'ఫెమినా' కవర్ పేజీపై సమంతను చూసిన ప్రతి ఒక్కరూ బ్యూటీఫుల్ హీరోయిన్! అంటూ కామెంట్స్ చేస్తున్నారు. నిజంగానే, ఆమెలో ఉన్న ధైర్యం, గ్లామర్, గ్రేస్ అన్నీ కలిపి ఒక రేర్ కాంబినేషన్. గోల్డెన్ కార్సెట్ లుక్‌లోనూ ఆమె మరింత స్టన్నింగ్‌గా కనిపించింది. ప్రతి డ్రెస్‌ని తనదైన స్టైలిష్ స్వాగ్‌తో క్యారీ చేయగల గుణం సమంతను ప్రత్యేకం చేస్తోంది.



# గ్యాప్ ను పూరించాలని చూస్తోన్న సంయుక్త!

సినీ ఇండస్ట్రీలో ఎవరికి ఎప్పుడు ఎలా ఛాన్సులొచ్చి బిజీ అయిపోతారో తెలియదు. అందుకే అంటారు ఇండస్ట్రీలో ప్రతీ శుక్రవారానికి స్టార్లు మారుతూ ఉంటారని. అలా సడెన్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన భీమ్లా నాయక్ సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చి ఆ సినిమాలో రానాకు జోడీగా నటించి అందరి కళ్లలో పడింది సంయుక్త మీనన్. మొదటి సినిమానే పవన్ సినిమా కావడం, దానికి తోడు ఆ సినిమా హిట్ అవడంతో సంయుక్తకు ఆఫర్లు క్యూ కట్టాయి. రెండో సినిమాగా కళ్యాణ్ రామ్ తో బింబిసార చేసింది. ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఆ తర్వాత మూడో సినిమాగా సార్ సినిమాను ధనుష్ తో కలిసి చేసి మరో సూపర్ డూపర్ హిట్ ను అందుకుంది సంయుక్త. దీంతో కెరీర్ స్టార్టింగ్ లోనే బ్యాక్ టు బ్యాక్ విజయాలతో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్న లక్కీ హీరోయిన్ గా సంయుక్త మారిపోయింది. సార్ తర్వాత మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ తో కలిసి విరూపాక్ష సినిమా చేస్తే ఆ సినిమా అందరినీ ఆకట్టుకుంది. విరూపాక్షలో ఏకంగా నెగిటివ్ టచ్ ఉన్న పాత్ర చేసి అందరినీ ఆశ్చర్యపరించింది సంయుక్త.



# ఖిలాడీ బ్యూటీ గ్లామర్ షో

తెలుగు అమ్మాయిలు టాలీవుడ్‌లో హీరోయిన్స్‌గా రాణించడం సాధ్యం కాదని చాలా మంది అనుకుంటూ ఉంటారు. నిజంగానే తెలుగు మాట్లాడే హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాల్లో నటించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అయితే కొద్ది మంది అమ్మాయిలు మాత్రం ఉత్తరాది ముద్దుగుమ్మలకు ఏ మాత్రం తీసి పోకుండా అందంగా కనిపించడంతో పాటు, స్కిన్ షో చేయడం ద్వారా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కించుకుంటారు. ఏపీకి చెందిన డింపుల్ హయతి టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించింది. రవితేజతో కలిసి 'ఖిలాడీ' సినిమాలో నటించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. పలు సినిమాల్లో నటించిన డింపుల్ తమిళ్ సినిమాల్లోనూ నటించి మెప్పించేందుకు ప్రయత్నించింది.

19 ఏళ్ల వయసులోనే 'గల్ఫ్' అనే సినిమాలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. 2017లో విడుదల అయిన ఆ సినిమా డింపుల్‌కి నటిగా మంచి పేరును తెచ్చి పెట్టింది. 2019లో ఈమె నటించిన మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ముఖ్యంగా వరుణ్ తేజ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన గద్దలకొండ గణేష్ సినిమాలో చేసిన ఐటెం సాంగ్‌తో టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. జర్రా జర్రా... అంటూ సాగే ఆ పాటకు మంచి రెస్పాన్స్ దక్కింది. దాంతో డింపుల్ హయతి కెరీర్ స్పీడ్ అందుకుంది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా ఈమె అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell :  9966847463